రాజంపేటలో ఇసుక రీచలు ఏర్పాటు చేయాలి

ఇసుక అక్రమ రవాణా అరికట్టాలి- ఉచిత ఇసుక పాలసీ అమలు చేయాలి
సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా చేసిన కార్మికులు

విశాలాంధ్ర -రాజంపేట: రాజంపేటలో ఇసుక రీచ్ లను ఏర్పాటు చేసి భవణ నిర్మాణ కార్మికులకు పనులు కల్పించి ఆదుకోవాలని ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నాగసుబ్బా రెడ్డి, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ, ఏపీ భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు గాలి చంద్ర డిమాండ్ చేశారు. ఇసుక సమస్య పరిష్కారం చేసి నిర్మాణ కార్మికులను ఆదుకోవాలని -2లో

విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

బుధవారం 21, ఆగస్టు 2024 | 8 పేజీలు

నూతన పారిశ్రామిక విధానాన్ని రూపొందిస్తాం

కలెక్టర్ శ్రీధర్ చామకూరి

విశాలాంధ్ర-రాయచోటి : జిల్లా పరిశ్రమల ప్రోత్సాహ కమిటీ సలహాలు, సూచనలను పరిగణలో తీసుకొని నూతన పారిశ్రామిక విధానం 2024-29 ని రూపొందిస్తామని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం రాయచోటి కలెక్టరేట్‌లో ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు నూతన పారిశ్రామిక విధానం 2024-29పై పారిశ్రామిక సంఘాలు, మేధావి వర్గాలు, వివిధ శాఖల నుంచి సూచనలు సలహాల కోసం ప్రత్యేక జిల్లా పరిశ్రమల ప్రోత్సాహక కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పరిశ్రమల శాఖ అధికారి సూరిబాబు జిల్లాలో ఏర్పాటు అయిన ఏర్పాటు చేయబోయే వివిధ పరిశ్రమల గురించి, జిల్లాకు ఉన్న ప్రత్యేక ప్రయోజనాల గురించి, పరిశ్రమల ఏర్పాటుకు ఎదురవుతున్న సవాళ్ల గురించి జిల్లా కలెక్టర్కు వివరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ పారిశ్రామిక సంఘాలు, మేధావి వర్గాలు, వివిధ శాఖల నుంచి సూచనలు, సలహాలు అడగగా పారిశ్రామిక సంఘాల ప్రతినిధులు మాట్లాడుతూ పారిశ్రామిక విధానం 2015-20లో కొన్ని మంచి విధానాలు ఉన్నాయని, వాటిని మళ్లీ పునరుద్ధరించే బాగుంటుందన్నారు. పారిశ్రామిక ఎస్టేట్లో కనీస అవసరాలు అయిన రోడ్లు, నీటి సౌకర్యం, తదితర మౌలిక సదుపాయాలను తప్పనిసరిగా అందించేలా చర్యలు -5లో

ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహం

డిఐఈపిసి ప్రత్యేక సమావేశంలో కలెక్టర్ శివశంకర్ లోతేటి

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : జిల్లాలో నూతన పరిశ్రమల స్థాపన కోసం ఔత్సాహికులకు మరింత ప్రోత్సాహాన్ని అందివ్వడంతో పాటు ఇండస్ట్రీస్ డెవలప్మెంట్ పాలసీ (ఐడిపి) ప్రకారం.. ప్రభుత్వం అన్ని రకాల రాయితీలను అందిస్తుందని.. జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్లోని ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) హాలులో జిల్లా పారిశ్రామిక ఎగుమతులు, ప్రోత్సాహక కమిటీ (డిఐఈపిసి) ప్రత్యేక సమావేశం జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి తోపాటు.. జేసీ అదితి సింగ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో పారిశ్రామిక రంగాన్ని పటిష్టం చేసి.. మరింత విస్తృత పరిచేందుకు అన్ని అనుబంధ శాఖలు సమన్వయంతో జిల్లా ఆర్థిక ప్రగతికి ఆయువు పట్టు ఆయన పారిశ్రామిక రంగాన్ని.. మరింత అభివృద్ధి పథంలోకి తీసుకురావాలని సూచించారు. రాష్ట్రంలో పారిశ్రామిక పెట్టుబడుల ప్రోత్సాహకాన్ని పెంపొందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందన్నారు. అదే దిశగా జిల్లాలో కూడా పారిశ్రామిక రంగాన్ని మరింత పటిష్టం చేయాలన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న నూతన ఇండస్ట్రియల్ పాలసీకి అనుగుణంగా జిల్లా ఆర్థిక అభివృద్ధికి దోహద పడేలా.. జిల్లాలో నిరుద్యోగ యువతకు ఉపాధి, ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు ప్రోత్సాహం అందివ్వనున్నట్లు తెలిపారు. కొత్తగా పారిశ్రామిక రంగంలోకి అడుగిడాలనుకున్న వారికి ఆర్థిక ప్రోత్సాహాన్ని అందించేలా బ్యాంకర్లతో సమన్వయం చేయడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ ఔత్సాహిక నూతన పారిశ్రామికవేత్తలుగా ఎదిగేందుకు ప్రోత్సహించడం జరుగుతోందని, పరిశ్రమల ప్రమోషన్ కు సంబంధించి ఏవైనా దరఖాస్తులు పెండింగ్ లో ఉంటే వెంటనే పరిశీలించి పూర్తి చేసేలా చర్యలు చేపడతామన్నారు. జిల్లా స్థాయి నుండి పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో యువతకు పారిశ్రామిక పెట్టుబడులు, యూనిట్ల స్థాపనపై విస్తృతంగా అవగాహన పెంపొందిస్తున్నామన్నారు. ఎస్సి, ఎస్టీ నూతన పారిశ్రామిక వేత్తలకు సంబంధించి పెండింగ్ లో ఉన్న రాయితీ మొత్తం విడుదల చేసేందుకు రాష్ట్ర స్థాయి కమిటీలో ప్రభుత్వం దృష్టికి తీసుకెళతామన్నారు. పారిశ్రామిక అభివృద్ధి పాలసీ (ఐ.డి.పి.) 2024-29, ఎంఎస్ఎంఈ అండ్ ఎంటర్ప్రెన్యూర్ షిప్ లసీ 2024-29, ఫుడ్ ప్రాసెసింగ్ పాలసీ 2024-29 ప్రకారం జిల్లాలో పారిశ్రామిక అభివృద్ధికి తోడ్పాటు నిస్తామన్నారు. అనంతరం డీఐఈపిసి కమిటీ సభ్యులు, కోఆర్డినేటర్లు, ఇండస్ట్రియల్ నిర్వాహకుల నుండి వివిధ సెక్టార్లవారీగా సంబందిత అంశాలపై కలెక్టర్ అభిప్రాయాలను సేకరించి, వారికి -3లో

అవినీతికి కేరాఫ్.. రాజంపేట మార్కెట్.!

- దళారుల ధన దాహానికి..అన్నదాతలు దగా- వ్యాపారుల చేతుల్లోనే కూరగాయల ధరల నిర్ణయం
- రైతు చేయి మారగానే కూరగాయల ధరలు రెట్టింపు- పండించిన కూరగాయలకు ధరలు లేక రైతులు దిగాలు
- వినియోగదారులపై భారం మోపుతున్న వ్యాపారులు- పట్టించుకోని నగరపాలక, మార్కెటింగ్ శాఖ అధికారులు

మార్కెట్‌లో రోడ్డెక్కిన కూరగాయల వ్యాపారులు

ఎండనక.. వానరక.. పగలు.. రాత్రుళ్లతో సంబంధం లేకుండా ఆరుగాలం శ్రమించి పండించిన కూరగాయల రైతు మార్కెట్ దగాకు గురవుతున్నాడు. దళారుల దందాకు బలవుతున్నాడు. అష్టకష్టాలు పడి తాను పండించిన కూరగాయలను విక్రయించు కునేందుకు మార్కెట్కు తీసుకువస్తే సరైన ధర లభించడం లేదు. అయిన కాడికి కూరగాయలు అమ్ముకుని వెళ్లేలా దళారులు పరిస్థితులను సృష్టిస్తున్నారు. రైతు శ్రమ దోపిడీ జరుగుతున్నా చర్యలు తీసుకునే అధికారులే లేరు. రైతు చేయి మారగానే కూరగాయల ధరలు రెట్టింపు అవుతున్నాయి. ఇందుకు నిదర్శనమే రాజంపేట పట్టణ కేంద్రంలోని నడిబొడ్డున ఉన్నటువంటి మార్కెట్ అని చెప్పడంలో సందేహం లేదు. ప్రతిరోజు మార్కెట్ లో వ్యాపారులు చేస్తున్న మోసాలకు అటు రైతు.. ఇటు వినియోగదారులు దోపిడీకి గురవుతున్నారు.

విశాలాంధ్ర -రాజంపేట:

ఆరుగాలం కష్టించి పండించిన కూరగాయల రైతులు కన్నీరు కారుస్తున్నారు. వేలాది రూపాయలు పెట్టుబడులతో కూరగాయల తోటలు సాగు చేసిన రైతులకు గిట్టుబాటు ధర లేక దిగాలు చెందుతున్నారు. రైతు చేయి మారగానే కూరగాయల ధరలు రెట్టింపవుతున్నాయి. మార్కెటింగ్ శాఖ అధికారులు ధరల నియంత్రణ ఊసెత్తటం లేదు. రైతులకు న్యాయం చేయాల్సిన అధికారులు ముఖం చాటేస్తున్నారు. మార్కెట్ మొదలు వ్యాపారుల కమీషన్, కూరగాయల తోటల నుంచి మార్కెట్కు చేర్చటానికి అయ్యే ఖర్చులు తడిసిమోపెడవుతున్నాయి. పండించిన కూరగాయాలు మార్కెట్కు తీసుకొచ్చినా ధర మాత్రం వ్యాపారులు నిర్ణయించాల్సిందే. ఆ ధరకు కొనుగోలు చేసి వచ్చే మొత్తం పది శాతం వ్యాపారులు కమీషన్ రూపంలో పోతుంది. మిగిలింది మాత్రమే రైతుకు దక్కుతుంది. రిటైల్ వ్యాపారులు కమీషన్ వ్యాపారుల వద్ద కూరగాయలు కొనుగోలు చేసి వినియోగదారులపై రెట్టింపు భారం మోపుతూ.. ధరలు ఇబ్బడి ముబ్బడిగా పెంచుతున్నారు. ఓ వైపు రైతులు ధరలు లేవని లబోదిబో అంటుంటే రిటైల్ వ్యాపారులు మాత్రం వినియోగదారుల పై -5లో

జాతీయ పశు వ్యాధి నియంత్రణ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర- రాజంపేట: ఈనెల 20 నుండి సెప్టెంబర్ 18వ తేదీ వరకు నిర్వహిస్తున్న జాతీయ పశు వ్యాధి నియంత్రణ పథకం కార్యక్రమాన్ని పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని రాజంపేట డివిజన్ పశుసంవర్ధక శాఖ ఉపసంచాలకులు వై.విజయ భాస్కర్ రావు సూచించారు. ఈ పథకంలో భాగంగా మంగళవారం మండల పరిధిలోని గొల్లపల్లి, నారపు రెడ్డి పల్లె గ్రామాలలో పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు వేశారు. ఈ సందర్భంగా ఉపసంచాలకులు వై.విజయ్ భాస్కర్ రావు మాట్లాడుతూ మంగళవారం సుమారు 185 గేదెలకు టీకాలు వేయడం జరిగిందని, నాలుగు నెలలు వయస్సు దాటిన ఆవులు, గేదెలకు తప్పనిసరిగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలని పాడి రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రాంతీయ పశు వైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్ కే.ప్రతాప్, జె వి ఓ వరదయ్య, ఎల్ ఎస్ ఏ లు బసవరాజు, హరిబాబు, పశు వైద్యశాల సిబ్బంది పాల్గొన్నారు.

ప్రపంచ దోమల దినోత్సవంపై అవగాహన

విశాలాంధ్ర - కడప : ప్రపంచ దోమల దినోత్సవం సందర్భంగా డి.ఎం.అండ్ హెచ్.ఓ డాక్టర్ కే.నాగరాజు ఆధ్వర్యంలో డి.ఎం అండ్ హెచ్.ఓ ఛాంబర్ నందు ప్రోగ్రాం ఆఫీసర్స్ మరియు వైద్య సిబ్బందితో అవగాహన సమావేశం నిర్వహించడమైనది. దోమలు పుట్టకుండా మరియు కు ట్టకుండా చేసి దోమల ద్వారా వచ్చే మలేరియా, డెంగ్యూ,చికెన్ గున్యా, మెదడువాపు మరియు బోదకాలు వంటి వ్యాధులనుండి రక్షణ పొందుదాం అను నినాద ముతో జిల్లాలోని ప్రజలందరికీ అవగాహన కల్పించాలి. సార్ రోనాల్డ్ రోస్ 13-05-1857 లో జన్మించాడు.1897 లో మలేరియా పారసైట్ దోమ ద్వారా వ్యాప్తి చెందుతుందని కనుగొన్నాడు. ఇందు కుగాను 1902 లో నోబెల్ బహుమతి పొందాడు. ఈ కార్యక్రమంలో డీపీఎంఓ డాక్టర్ భూషణ్ రెడ్డి, డీఎంఓ మనోరమ, ఖాజా మొహిద్దిన్ ఎపిడిమాఇజిస్టు, ఆర్.బి.ఎస్.కే కోఆర్డినేటర్ డాక్టర్ రమేష్,డీ.ఎస్.ఓ డాక్టర్ వెంకట చంద్రారెడ్డి, ఏ.ఎం.ఓ వెంకటరెడ్డి మరియు మలేరియా, ఎపడమిక్, డెమో సిబ్బంది పాల్గొన్నారు.

..ఇసుక రీచ్‌లు ఏర్పాటు చేయాలి

(మొదటి పేజీ తరువాయి) డిమాండ్ చేస్తూ మంగళవారం ఆర్ అండ్ బీ బంగ్లా నుంచి సబ్ కలెక్టర్ కా ర్యాలయం వరకు ప్రదర్శన నిర్వ హించి అనంతరం సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహిం చారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత నాలుగు ఐదు నెలలుగా రాజంపేట పరిసర ప్రాంతాల్లో వేలాది మంది భవన నిర్మాణ రంగం మీద నిర్మాణ రంగ కార్మికులు పనిచేస్తున్నారని వారికి పనులు చేయడానికి పనులు లేక నిర్మాణ రంగం కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని రాష్ట్రంలో ఇసుక పాలసీ అమలు చేసి నిర్మాణ రంగం కార్మికులను ఆదు కోవాలని వారు డిమాండ్ చేశారు. రాజంపేట పరిసర ప్రాంతాల నుంచి ఇసుక అక్రమ రవాణా జరుగుతున్నదని ట్రాక్టర్ ఇసుక 7000, టిప్పర్ ఇసుక 30000 అక్రమ రవాణా చేసి అమ్ముకుం టున్నారని అక్రమ రవాణాను అడ్డుకు నేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు రాధాకృష్ణ, జిల్లా ఉపాధ్యక్షుడు ఎం ఎస్ రాయుడు, ఏఐటీయూసీ రాజంపేట పట్టణ కార్యదర్శి సికిందర్,భవణ నిర్మాణ కార్మిక సంఘం నాయకులు వెంకటయ్య, నరసింహ, మహమ్మద్ హుస్సేన్, నన్నే సాహెబ్,కాయల రమణ,ఈ.రమణ,వెంకప్ప, భాస్కర్, సుబ్రహ్మణ్యం, రమేష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్లకు కౌన్సిలింగ్

విశాలాంధ్ర-పులివెందుల: స్థానిక పోలీస్ స్టేషన్‌లో మంగళవారం ఎస్పీ హర్షవర్ధన్‌రాజు, పులివెందుల డీఎస్పీ మురళీనాయక్‌ల ఆదేశాల మేరకు సీఐ హాజీవలి ఆటో డ్రైవర్లకు కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆటో డ్రైవర్లను సమావేశపరచి వారిని ఉద్దేశించి సీఐ మాట్లాడుతూ ప్రతి ఒక ఆటోడ్రైవర్ తప్పనిసరిగా లైసెన్స్, ఇన్సూరెన్స్ మరియు ఆర్.సి కలిగి,యూనిఫామ్ ధరించి ఆటో నడపాలన్నారు. పులివెందులటౌన్ నందు సుమారు 600 ఆటోలకు దాదాపు 340 ఆటోలకు నెంబర్లు మంజూరు చేసినట్లు, మిగిలినవారు ప్రతి ఒక్కరు పోలీస్ స్టేషన్ నకు వచ్చి నెంబర్లను మంజూరు చేయించు కోవాల న్నారు. ప్రజలు ఆటోలలో ప్రయాణిస్తున్నప్పుడు తమ విలువైన వస్తువులుగాని లేదా డబ్బులు గాని మరచిపోయి వెళ్ళినప్పుడు వాటిని డ్రైవర్లు పోలీస్ స్టేషన్ నందు అప్పగించవలెనని గుర్తు చేశారు. ఆటోలలో పరిమితికి మించి ప్రజలను ఎక్కించుకొని నడుపరాదని సూచించారు.

ట్రాఫిక్ సీఐ హాజీవలికి సన్మానం: పట్టణంలో ఇటీవల ట్రాఫిక్ సీఐగా బాధ్యతలు చేపట్టిన హాజీవలికి సన్మానం లభిం చింది. ఈ సంద

ర్భంగా స్నేహిత అమృత హస్తం బృందం ఆధ్వర్యం లో హాజీ వలిని ఘనంగా సత్కరిం చారు. కార్యక్ర మంలో సేవా సమి తి బృందం శివ చాంద్ బాషా, సుదర్శన్,రాజా, నేత్ర సేకరణ కేంద్రం టెక్నీషియన్ హరీష్ పాల్గొన్నారు.

దోమల నియంత్రణపై అవగాహన

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల అర్బన్ లోని బాలికల హాస్టల్ విద్యార్థులకు సబ్ - యూనిట్ అధికారి సిద్దయ్య ఆధ్వర్యంలో దోమల నియంత్రణపై మంగళవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిద్దయ్య మాట్లాడుతూ దోమల వల్ల మలేరియా వ్యాపిస్తుందని 1897లో బ్రిటిష్ వైద్యుడు సర్ రోనాల్డ్ రాస్ కనుగొన్నారన్నారు. ప్లాస్మోడియం పరాన్నజీవులు దోమల రక్తం ద్వారా వ్యాపిస్తాయని, కాలేయానికి చేరిన తర్వాత ఎర్ర రక్త కణాలను వేగంగా సోకుతుందన్నారు. దీనిపై పరిశోధన చేసినందుకు రోనాల్డ్ రాస్ కు 1902లో ఫిజియాలజీలో నోబెల్ బహుమతి లభించిందన్నారు. దోమల వల్ల వచ్చే వ్యాధులపై అవగాహన పాటు, వ్యాధుల లక్షణాలు మరియు చికిత్స గురించి కూడా సమాచారం ఇచ్చామన్నారు. దీనివల్ల అనారోగ్యం బారిన పడకుండా ఉండేందుకు అనాఫిలిస్ అడ దోమకాటు వలన మలేరియా వ్యాపిస్తుందని ఎవ్వరు దోమకాటు కు గురి కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని విద్యార్థులకు సిద్దయ్య తెలియజేశారు. ఈ కార్యక్రమములో హాస్టల్ సంక్షేమ అధికారిణి కళావతి పాల్గొన్నారు.

మానవత ఆధ్వర్యంలో శాంతి ర్యాలీ

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల పట్టణంలో మంగళవారం ప్రపంచశాంతి కోసం శాంతి ర్యాలీ నిర్వహించారు. తొలుత గాంధీ విగ్రహానికి పూల మాల వేసి ర్యాలీ ప్రారంభించారు. శాంతి ర్యాలీ లో మానవత డైరెక్టర్ నరెడ్డి శివప్రకాష్ రెడ్డి, పులి వెందుల మునిసిపల్ చైర్మన్ డా "వరప్రసాద్, ఎస్ఐ నారాయణ, మానవత చైర్మన్ డి. వి. కొండారెడ్డి, కన్వీనర్ బి వి. క్రిష్ణారెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యుడు సి. కృష్ణారెడ్డి, మానవత ప్రెసిడెంట్ జయరాజ్, కోశాధికారి హరిచంద్రా రెడ్డి, కార్యవర్గ సభ్యులు, సభ్యులు, ప్రభుత్వ పాఠశాల, అహోబిలా పురం విద్యార్థులు,ఉపాధ్యాయులు, పాల్గొన్నారు..

ప్రత్యేక అలంకరణలో కోనగవేశ్వరుడు

విశాలాంధ్ర-పులివెందుల: పులి వెందుల మండలం మోట్నూ్త పల్లె గ్రామ సమీపాన వెలసిన స్వయంభు కోనగవేశ్వరుడు ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. శ్రావణ పౌర్ణమి పురస్కరించుకుని ఆలయ వ్యవస్థాపకులు పుష్పగిరి ఓబుల్‌రెడ్డి ఆధ్వర్యంలో గవేశ్వరుడికి ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ప్రతి పౌర్ణమి రోజున గవేశ్వరస్వామికి ప్రత్యే క పూజలు నిర్వహిస్తారు. ఈ క్రమంలో శ్రావణ పౌర్ణమి రోజున రాఖీ పండుగ వేళ స్వామి వారికి విశిష్ట పూజలు చేశారు. భక్తులు స్వామివారిని దర్శించు కుని తీర్థప్రసాదాలను స్వీకరించారు.

ప్రపంచ శాంతి కోసం కృషి చెయ్యాలి

విశాలాంధ్ర-గాలివీడు: ప్రపంచ శాంతి కోసం కృషి చెయ్యాలని కోరుతూ మానవతా సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులతో కలసి శాంతి ర్యాలి నిర్వహించారు. మానవతా సంస్థ వారోత్సవాల్లో భాగంగా మంగళవారం గాలివీడు శాఖ ఆధ్వర్యంలో గేటు నాలుగు రోడ్ల కూడలి నుండి బస్టాండు వరకూ ర్యాలీ సాగింది.ఈకార్యక్రమనికి ముఖ్య అతిథులగా పాల్గొన్న ఏఎస్ఐ అంజిరెడ్డి, ప్రధానోపాధ్యాలు మోహిద్దీన్ మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో మానవతా విలువలు తరిగిపోతున్నా యన్నారు. ఉగ్రవా దాన్ని రూపుమాపేందుకు ప్రజలు తమవంతు సహకారం అంద జేయాలని కోరారు.పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతీ ఒక్కరూ మొక్కలు నాటాలని సూచించారు. ఈకార్యక్రమంలో మానవతా మండల బాధ్యులు, డైరెక్టర్లు, సలహాదారులు, కార్య వర్గ సభ్యులు పాల్గొన్నారు.

నిరుపయోగంగా సోలార్ సిస్టమ్

విశాలాంధ్ర - సంబేపల్లి : మండల కేంద్రం పోలీస్ స్టేషన్ ప్రక్కన మరమ్మత్తులకు నోచుకోని సోలార్ సిస్టమ్ మోటార్ పంప్, వివరాలలోకి వెళితే 2017 వ సంవత్సరం లో అప్పటి ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ నిధులతో దాదాపు గా 10 లక్షల రూపాయలు మంజూరు చేసి ఆర్‌డబ్ల్యుఎస్ వారు దాదా పుగా 5000 లీటర్లు సామర్థ్యంతో వాటర్ ట్యాంక్ ను ఏర్పాటు చేసి మండల కేంద్రం లో ఇందిరా నగర్ , నామాల గుట్ట, ఎమ్మార్వో ఆఫీస్ వెనుకల ప్రాంతాలకు త్రాగునీటిని అందించేవారు , ఈ మోటర్ ఏటువంటి మరమ్మతులు లేకుండా 2019 వరకు పనిచేసింది ఆ తర్వాత ఏర్పడిన ప్రభుత్వం సంబంధిత అధికారుల నిర్లక్ష్యం వలన దీనిని ఏ మాత్రం పట్టించుకోకుండా గాలికి వదిలేశారు కనీసం ఇప్పుడైనా సంబంధిత అధికారులు దీనిని పర్యవేక్షించి వెంటనే మరమ్మత్తులు చేయించి యధావిధిగా ప్రజలకు త్రాగునీటిని అందించాలి అని కోరుకొంటున్నారు.

చిరు ఉద్యోగులపై రాజకీయ వేధింపులు తగదు: సిపిఐ

విశాలాంధ్ర - జమ్మలమడుగు : ప్రభుత్వాలు మారినప్పుడల్లా చిరు ఉద్యోగులపై రాజకీయ వేధింపులకు గురి చేయడం సరైన పద్ధతి కాదని సిపిఐ జమ్మలమడుగు కార్యదర్శి ప్రసాద్ అన్నారు. స్థానిక ఐసిడిఎస్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టి అనంతరం సిడిపిఓ రాజేశ్వరి దేవికి వినతి పత్రం అందజేశారు. ప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వాలు మారినప్పుడల్లా ఆశ, అంగన్వాడి, మధ్యాహ్న భోజనం కార్మికులపై గ్రామాలలో పట్టణాలలో రాజకీయ వేధింపులు అధికమయ్యాయి అని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత ప్రభుత్వం చిరు ఉద్యోగుల పట్ల సానుభూతితో వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు కృష్ణయ్య, వెంకటరమణ, మధు, రాంప్రసాద్, చంద్ర, కే. వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : రాజీవ్ గాంధీ 80వ జయంతి సందర్భంగా స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు విష్ణుప్రీతంరెడ్డి మాట్లాడుతూ మాట్లాడుతూ విమానయాన సంస్థపై మక్కువతో పైలట్గా ఉద్యోగం చేశారు. రాజకీయాలకు దూరంగా ఉండాలనుకున్న ఆయన 1980లో తన తమ్ముడు సంజయ్ గాంధీ అనుకోకుండా జరిగిన ప్రమాదంలో మరణించడంతో, రాజీవ్ గాంధీ రాజకీయాల్లోకి అడుగుపెట్టారు. 1984లో, ఇందిరా గాంధీ మరణం తరువాత, భారత ప్రధానిగా బాధ్యతలు స్వీకరించారన్నారు. ప్రధానిగా రాజీవ్ గాంధీ టెక్నాలజీ, కమ్యూనికేషన్ రంగాల్లో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చారు. ఆయన యువతను ప్రోత్సహించడం, దేశాభివృద్ధికి ముందడుగు వేయడం వంటి ఎన్నో మంచి పనులు చేశారన్నారు. 1989 వరకు ప్రధానిగా కొనసాగిన ఆయన, 1991లో అనుకోకుండా ఉగ్రవాదుల చేతుల్లో మరణించారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు పఠాన్ మొహమ్మద్ అలీఖాన్, మామిళ్ల నరసింహులు, మామిళ్ల బాబు, విజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

ఎయిడ్స్‌పై అవగాహన

విశాలాంధ్ర – కడప : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సొసైటీ ఆదేశాల మేరకు జిల్లా ఎయిడ్స్ నియంత్రణ మరియు నివారణ సంస్థ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కడప వారు సంయుక్తంగా నిర్వహించిన యూత్ ఫెస్ట్ 2024 భాగంగా హెచ్ఐవి ఎయిడ్స్‌పై అవగాహనా కోసం యువతకు ఈ రోజు 20.08.2024 మారథాన్ 5కె పరుగు పోటీలు డిఎంహెచ్వో డాక్టర్ కె నాగరాజు మరియు జిల్లా లీగల్ సెల్ అథారిటీ జడ్జి బాబా ఫక్రుద్దీన్ ప్రారంభిం చారు. ఈ పోటీలు స్థానిక మహవీర్ సర్కిల్ కొత్త కలెక్టరేట్ రోడ్డు నుంచి రిమ్స్ బ్రిడ్జి వరకు మరియు యూటర్న్ తీసుకుని మహా వీర్ సర్కిల్ వరకు నిర్వహించారు. ఈ పరుగు పోటిలలో ప్రభుత్వ మరియు ప్రైవేటు కళాశాలలు, విశ్వవిద్యాల యలలో నుండి 17 నుండి 25 సంవత్సారాలు వయసు గల వారు పాల్గొన్నారు. ఈ కార్యక్రమములో జిల్లా లేప్రోసి, ఎయిడ్స్ మరియు టిబి అధికారి డాక్టర్ రవి బాబు, జిల్లా ఇమ్మునిజేషన్ అధికారి డాక్టర్.ఉమామహేశ్వర్ కుమార్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ప్రోగ్రాం ఆఫీసర్లు, జిల్లా క్రిడా శాఖాదికారి కే. జగన్నాథ్ రెడ్డి , జిల్లా నెహ్రు యువ కేంద్ర అధికారి మనికంట, జిల్లా రెడ్ రిబ్బన్ క్లబ్బు కోఆర్డినేటర్ నాగరాజు, జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ అలీ హైదర్, క్రిడశాఖ కోచ్లు, డీఏపీసీయూ సిబ్బంది పాల్గొన్నారు.

నీటి సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలి

కమిషనర్ వై.ఓ.నందన్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగర ప్రజలకు మంచినీళ్ల సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని కమిషనర్ వై.ఓ. నందన్ అన్నారు. మంగళవారం మార్నింగ్ విజిట్ లో భాగంగా గండి వాటర్ వర్క్స్, జగనన్న కాలనీ, పక్కిర్పల్లి చెరువు, సిఎస్ఐ చర్చి మరియు నిరంజన్ నగర్ కాలనీ లను ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్ మరియు శానిటేషన్ విభాగ అధికారులతో కలసి పరిశీలించారు. కడప ప్రజలకు నీటి సరఫరా సమృద్ధి ఏర్పాటు చేయుట కొరకు గండి వాటర్ పంపు హౌస్ పరిశీలించారు. స్టాక్ రిజిస్టర్లు, అటెండెన్స్ రిజిస్టర్లు ఏర్పాటు చేసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఇన్ ఫిల్టరేషన్ వెల్ వద్ద పైప్ లైన్ పరిశీలించి పంపు హౌస్ నందు 75 హెచ్ పి మోటార్స్ పరిశీలించారు. లింగంపల్లి పంప్ హౌస్ వద్ద ఏర్పాటు చేయవలసి నటువంటి వసతులు, మిషనరీ సంబంధిత ఫైల్స్ వెంటనే సబ్మిట్ చేయాలని సూచించారు. వాటర్ ట్యాంక్ నందు పైపులు నీరు బయటకు వెళ్లకుండా తగు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశిం చారు. హెడ్ వాటర్ వర్క్స్ వద్ద సీసీ కెమెరాస్ వాడుకలోకి తీసుకువచ్చే విధంగా చూడాలని అధికారులను ఆదేశించారు. జగనన్న అన్న కాలనీ ని తనిఖీ చేసారు అక్కడ ప్రజలతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ అధికారులు, శానిటేషన్ అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ భూముల్లో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర – బద్వేలు : బద్వేల్ మండలం సి కొత్తపల్లె రెవెన్యూ పొలం సర్వేనంబర్ 54 /1,54/2,54/3,54/4 లో ప్రభుత్వ భూమి ప్రభుత్వ భూములు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని స్థానిక బద్వేల్ ఎమ్మార్వో ఆఫీస్ ముందు ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం బద్వేల్ కమిటీ ఆధ్వర్యంలో రెండవ రోజు రిలే దీక్షలు కొనసాగించడం జరిగింది. ఈ దీక్షలు ప్రారంభించటానికి వచ్చిన వ్యవసాయ కార్మిక సంఘం మహిళా సంఘం అధ్యక్ష కార్యదర్శులు ఉమా దుర్గమ్మలు ప్రారంభించారు దీక్షలో కూర్చున్న వారు తీ సునీత గురమ్మ ఓబులమ్మ సుబ్బమ్మ గోపాలమ్మ రామక్క లచ్చుమ్మ రాజమ్మ ఉమా తదితరులు నాయకులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం నిషేధం

కలమల్ల ఎస్ఐ తిమోతి

విశాలాంధ్ర- యర్రగుంట్ల : బహిరంగ ప్రదేశాల్లో మద్యాన్ని సేవించడం నిషేధం చడ మైనదని అలాంటి వారిపై చట్టపర చర్యలు తీసుకుంటామని కలమల్ల ఎస్ఐ తిమోతి హెచ్చరించారు. మంగళవారం ఆయన కలమల్లలోని ప్రభుత్వ మద్యషాపు వద్ద గ్రామ పంచాయతీ పారిశుధ్య సిబ్బందితో అక్కడి పరిసరాలను శుభ్రం చేయించారు. ఈ సందర్భంగా తిమోతి మాట్లాడుతూ జిల్లా ఎస్పీ ఆదేశానుసారం తాము ఈ చర్యలకు ఉపక్రమించామన్నారు. ఎక్కడ పడితే అక్కడ మద్యం సేవించడం వల్ల స్థానికులకు అసౌకర్యంగా ఉన్న నేపథ్యంలో తాము ఈ అంశంపై ప్రత్యేకంగా దృష్టి సారించామని ఎస్ఐ వివరించారు.

ఉపాధి హామీ పనులపై ఎంపీడీవో సమావేశం

విశాలాంధ్ర – బ్రహ్మంగారి మఠం : మండల పరిధిలోని గ్రామాల వారీగా గ్రామీణ ఉపాధి హామీ పథకంలో జరిగిన పనులు ఆర్థిక సంవత్సరం 2023, 2024 జరిగిన పనులపై ఆడిట్ జరుగుతు న్నాయని అందులో భాగంగానే గ్రామీణ ప్రాంతాలలో జరిగిన మహాత్మ గాంధీజాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం గ్రామాలలో గ్రామ సభలో నిర్ణయం చాలని ఉపాధి సిబ్బందితోసమావేశాన్ని మండల అభివృద్ధి అధికారి, వెంగముని రెడ్డి, పేర్కొన్నారు . మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధి హామీ సిబ్బంది పంచాయతీరాజ్ శాఖ అధికారి, ప్రతాప్ రావు, వారి సిబ్బంది సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రహ్మంగారిమఠం మండలానికి గ్రామాల వారీగా జరిగిన, ఉపాధి హామీ, పథకంలో భాగంగా జరిగిన పైన ఆర్థిక సంవత్సరం 2023,2024 జరిగిన పనులు సామాజిక తనిఖీ బృందం సోషల్ ఆడిట్ జరుగుతున్నాయని అందులో భాగంగానే 14 సచివాలయంలో గ్రామాల గ్రామసభలు నిర్వహించాలని ప్రజలతో ముఖా ముఖి కార్యక్రమం చేపట్టి ప్రజాప్రతినిధులు అధికా రులు కలిసి సమావేశాన్ని నిర్మించాలని వారు సూచించారు గ్రామాలలో జరిగే సమావేశానికి స్థానిక ప్రజాప్రతి నిధులు అధికారులు తప్పనిసరి హాజరుకావాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో పంచా యతీరాజ్ శాఖ ఏఈ ప్రతాప్ రావు, ఉపాధి హామీ పథకం ఏపీవో హరి ప్రసాద్, ఈసీ జగన్మోహన్ రెడ్డి, పంచాయతి కార్యదర్శులు, సచివాలయం అసిస్టెంట్ ఇంజనీర్లు పాల్గొన్నారు.

భారత్ బంద్‌ను జయప్రదం చేయాలి

విశాలాంధ్ర – జమ్మలమడుగు : కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఏర్పడినాటి నుండి దేశంలో అల్లర్లు మరియు పశ్చిమ బెంగాల్లో జరిగిన జూనియర్ డాక్టర్ హత్య ఘటనపై నేడు జరగబోయే భారత్ బందుకు ఆర్.వి.పి.ఎస్ రాష్ట్ర కార్యదర్శి కెసి పాములేటి పేర్కొన్నారు. మంగళవారం జమ్మలమడుగు పట్టణంలోని అతిథి గృహంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ దేశంలోని మణిపూర్‌లో జరిగిన అల్లర్లు మరియు పశ్చిమబెంగాల్లో జరిగిన డాక్టర్ హత్య ఘటనలకు నిరసన తెలియజేస్తున్నామన్నారు. దేశంలో మరియు రాష్ట్రంలో మహిళలకు రక్షణ లేకుండా పోతుందని వాపోయారు. ఇది ఇలాగే కొనసాగితే తీవ్రస్థాయిలో ఉద్యమం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆర్వీపిఎస్ నాయకులు సతీష్ రెడ్డి, ఏలియా, భాషా పాల్గొన్నారు.

దోమల నివారణపై అవగాహన ర్యాలీ

విశాలాంధ్ర – బ్రహ్మంగారి మఠం : మండల పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సర్ రోనాల్డ్ రాస్ చిత్రపటాన్ని ప్రదర్శించి దోమల నివారణకు తీసుకోవలసిన చర్యల గురించి అవగాహనా ర్యాలీ నిర్వహించిన వైద్య సిబ్బంది. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా డిప్యూటీ డి.ఎమ్. హెచ్.ఓ మల్లేష్, మెడికల్ ఆఫీసర్, మాట్లాడుతూ అనోఫిలస్‌ఆనే దోమ వల్ల మలేరియా వస్తుందన్నారు. ఇంట్లో ప్రతి శుక్రవారం చేసుకున్నప్పుడు నీళ్ల డ్రమ్ములో దోమలు లేకుండా చూసుకోవాలన్నారు. మన ఆరోగ్యం మన చేతిలో ఉందని ప్రజలు గమనించుకోవాలని వారు సూచిం చారు. ఈ కార్యక్రమంలో స్థానికవైద్యాధికారి సంపత్ కుమార్, వైద్య సిబ్బంది రక్త పరీక్ష అధికారి రమణ కుమార్, హెల్త్ అసిస్టెంట్, మదవ నాయుడు, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: భారతరత్న మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ గారి జయంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించినట్లు అన్నమయ్య జిల్లా కాంగ్రెస్ నాయకులు ఎస్ఎండి గౌస్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పీసీసీ డిల్ గట్ రాష్ట్ర మైనార్టీ వైస్ చైర్మన్ మొహమ్మద్ రఫీ, రాయచోటి చిన్నకృష్ణ, జిల్లా కిసాన్ ప్రెసిడెంట్ మహమ్మద్ అలీ ఖాన్ ,డిసిసి జనరల్ సెక్రెటరీ ఎం బషీర్ అహ్మద్, డిసిసి సెక్రెటరీ ఎస్ఎండి జఫరుల్లా, ఆర్ వెంకట రమణ, బషీర్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

టిడిపి అభిమాని తిరుమల పాదయాత్రకు సంఘీభావం

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: రాయచోటి అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచి రాయచోటి ఎమ్మెల్యే, రాష్ట్ర రవాణా యువజనక్రీడా శాఖ మంత్రి మండపల్లి రాంప్రసాద్ రెడ్డి కావడంతో గాలివీడు నుండి తిరుమలకు పాదయాత్రగా మొక్కు తీర్చుకొని వెళుతున్న టిడిపి అభిమాని కసిరెడ్డి వెంకట శివారెడ్డి కి మంగళవారం సందేపల్లి మండల టిడిపి కార్యకర్తలు సంఘీభావం తెలియజేశారు. రాయచోటి అభివృద్ధి మంత్రి రాంప్రసాద్ రెడ్డి కే సాధ్యమని తెలిపారు. కూటమి ప్రభుత్వం లో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో అభివృద్ధి సాధ్యమన్నారు .ఈ ఐదేళ్లలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తుందన్నారు. అభిమానిగా తమ నాయకుడి కోరిక తీరినందుకు మొక్కుపొడి చెల్లించుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లుశశిధర్ రెడ్డి, గోపాల్ టిడిపి జిల్లా ప్రచార కార్యదర్శి సుబ్బరాజు యాదవ్, హేమంత్, మాదం రాజశేఖర్ రెడ్డి, తెలుగు యూత్ హరిప్రసాద్, శేషాద్రి రెడ్డి పలువురు టిడిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

..పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహం

(మొదటి పేజీ తరువాయి) పలు సూచనలు, సలహాలు అందించారు. ఈ సమావేశంలో డిప్యూటీ చీఫ్/ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ డిపార్ట్మెంట్ కృష్ణ మూర్తి, ఇండస్ట్రీస్ జీఎం జయలక్ష్మి, లీడ్ బ్యాంక్ చీఫ్ మేనేజర్ జనార్దనం, అసోసియేట్ మెంబర్లు డిక్కీ కో ఆర్డినేటర్ శివశంకర్, రామమూర్తి నాయక్, సిక్కి కో ఆర్డినేటర్ సి.బాబు, డీఐపి కోఆర్డినేటర్ రమణ, ఏపీఐఐసీ ప్రతినిధులు, వ్యవసాయ, ఉద్యాన శాఖ, ఫిషరీస్, పశు సంవర్ధక, హాండ్ లూమ్స్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు, వాణిజ్య పన్నుల శాఖ, ఏపీఎస్ పిడిసిఎల్, లేబర్ శాఖల అధికారులు, జిల్లాలోని పలు పరిశ్రమల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల్లో అభ్యసనా సామర్థ్యాలను పెంచాలి

విశాలాంధ్ర- రాయచోటిటౌన్: విద్యార్థుల లో అభ్యసన సామర్థ్యాలను పెంచాలని జిల్లా విద్యా శాఖ అధికారి శివ ప్రకాష్ రెడ్డి ఉపాధ్యాయులకు తెలిపారు. సంబేపల్లె ఆదర్శ పాఠశాలలో మంగళవారం ఆయన పాఠశాల సందర్శించారు. సి.బి.ఎస్.సి. పరీక్షల సంసిద్ధత కొరకు నిర్వహిస్తున్న బేస్ లైన్ మాక్ టెస్ట్ రాస్తున్న పదవ తరగతి విద్యార్థులకు పరీక్షలపై, ట్యాబుల వినియోగంపై అవగాహన కల్పిం చారు. ఉపాధ్యా యుల పాఠ్య ప్రణాళి కలను,టీచింగ్ డైరీల ను పరిశీలించా రు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ దిలీప్ కుమార్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

మానవతా ఆధ్వర్యంలో ప్రపంచ శాంతి కోసం ర్యాలీ

విశాలాంధ్ర – జమ్మలమడుగు : మానవతా సేవాసంస్థ జమ్మలమడుగు శాఖ ఆధ్వర్యంలో మంగళ వారం ప్రపంచ శాంతి కోసం ర్యాలీ నిర్వహించినట్లు మానవతా సేవాసంస్థ అధ్యక్షులు బి.టి. నరసింహా రెడ్డి పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ పట్టణంలోని పలు పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయుల మరియు మానవతా సేవా సంస్థ గౌరవ సభ్యులు, ఇతర సభ్యులు కలిసి ప్రపంచ శాంతిని ఆకాంక్షిస్తూ పట్టణంలో ర్యాలీ నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల డిప్యూటీ తహ సీల్దార్ వేణు గోపాల్ మరియు మండల విద్యాశాఖాధికారి చంద్రశేఖర్ రావు జెండాను ఊపి ర్యాలీ ప్రారంభించారు. ఈర్యాలీ పాతబస్టాండ్ నందు విద్యార్థినీ, విద్యార్థులతో ప్రపంచ శాంతి కొరకు ప్రతిజ్ఞ చేయించారు. అధ్యక్షులు నరసింహా రెడ్డి మాట్లాడుతూ సంస్థ చేస్తున్న కార్యక్ర మాలలో ప్రజలు అందరూ భాగస్వా ములు కావాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో సభ్యులు రవీంద్ర రెడ్డి, పిల్లలు మంచి విలువలు కలిగి వుండాలనిచెప్పారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రటరీ పార్థసారథి, సంజీవ రాయుడు, నరసింహులు పాల్గొన్నారు.

ప్రపంచ దోమల దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమం

విశాలాంధ్ర –ఖాజీపేట : ప్రపంచ దోమల దినోత్సవం సందర్భం గా మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సర్ రోనాల్డ్ రాస్ చిత్రపటా న్ని ప్రదర్శించి దోమల నివారణకు తీసుకోవలసిన చర్యల గురించి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, డాక్టర్ ఎస్. ముబీన్ మరియు డాక్టర్ ఎస్. ఆయేషా సుల్తానా ఆధ్వర్యంలో అవగాహన కార్యక్ర మం నిర్వహించారు. డాక్టర్ సర్ రోనాల్డ్ రాస్ 1857-1932 ఆడ ఏనాఫి లేసెస్ దోమ వలన మలేరియా వ్యాధి మానవులకు వ్యాపిస్తుందని 1897 ఆగష్టు 20 వ తేదిన కనుగొనడం వలన ఆ మహనీయుడిని గుర్తు చేసు కుంటూ ఈ రోజును దోమల దినోత్సవం గా పిలుచుకుం టున్నమన్నారు. ఖాజీపేట ఆరోగ్య సిబ్బంది ఆధ్వర్యంలో వరల్డ్ మస్కిటోస్ డే సందర్భంగా మనం చుట్టుపక్కల పరిసరాలలో మురికి నీళ్లు చెత్తాచెదారం లేకుండా పరిశు భ్రంగా ఉంచుకోవాలని అలాగే, ప్రతి శుక్రవారం డ్రై డే పాటించాలని దోమతెరలు వాడాలని జ్వరాలు (మలేరి యా, డెంగ్యూ, చికెన్ గున్యా బోధ కాలు వ్యాధి) వంటివి రాకుండా ఆరోగ్యం కాపాడుకోవాలని తగు జాగ్రత్తలు, సలహాలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమం లో ఆరోగ్య విస్తరణ అధికారి బి. నాగభూషణం, ఆశ నోడల్ ఆఫీసర్, ఈ. అరుణకుమారి, సూపెర్వైసోర్, బి. కృష్ణ ప్రియ హెల్త్ అసిస్టెంట్ విజయ భాస్కర్ సిహెచ్ఓ, టి. ఇందిర ఆశ, లక్ష్మీదేవి ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

అసాంఘీక కార్యక్రమాలకు పాల్పడితే చర్యలు : సీఐ



విశాలాంధ్ర–ఒంటిమిట్ట : సిద్దవటం, ఒంటిమిట్ట మం డ లాల పరిధిలో ఎవరైనా అసాంఘీక కార్యక్రమాలకు పాల్ప డితే కఠిన చర్యలు తీసుకుంటామని ఒంటిమిట్ట సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కృష్ణం రాజు నాయక్ హెచ్చరించారు. మంగళ వారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పెన్నానది నుంచి అక్రమ ఇసుక రవాణా, ఎర్రచందనం అక్రమ రవాణా, అక్రమ మద్యం చేస్తున్న వారిపై ఉక్కు పాదం మోపుతామన్నారు. ఎలాంటి అక్రమాలైనా తమకు సమా చారం ఇస్తే వారి పేర్లు గోప్యంగా ఉంచుతామన్నారు.

ప్రశ్నించేతత్వం అలవర్చుకోవాలి

శాస్త్రీయత లేని ఫలితాలను నమ్మవద్దు

నేషనల్ సైంటిఫిక్ టెంపర్ డే లో వైవియు విసి ఆచార్య కె. కృష్ణారెడ్డి

విశాలాంధ్ర-కడప వైవీయూ : శ్రీయత లేని ఫలితాలను నమ్మవద్దని ప్రతి విద్యార్థి ప్రశ్నించే తత్వాన్ని అలవర్చు కోవాలని యోగి వేమన విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య కే కృష్ణారెడ్డి అన్నారు. యోగివేమన విశ్వవిద్యాల యం జాతీయ సేవా పథకం జాతీయ సేవా పథకం జన విజ్ఞాన వేదిక సంయుక్త ఆధ్వర్యంలో నేషనల్ సైంటిఫిక్ టెంపర్ డే ను విశ్వవిద్యాలయంలోని సెనేట్ హాల్లో నిర్వహించారు ముఖ్యఅతిథిగా హాజరైన వై వి యు వి సి ఆచార్యకే కృష్ణారెడ్డి మాట్లాడుతూ విజ్ఞాన సాంకేతికతతో దేశం పురోగమిస్తుంటే మరోవైపు మూఢనమ్మకాలు విశ్వసిస్తుండడం బాధాకరమన్నారు. ఆర్థిక స్వావలంబనతో శాస్త్రీయత సాధ్యమని అభిప్రాయం వ్యక్తం చేశారు. సభకు అధ్యక్షత వహించిన వైవియూ కుల సచివులు ఆచార్య ఎస్ రఘునాథరెడ్డి మాట్లాడుతూ బాల్య దశ నుంచే పిల్లల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించాలన్నారు. నరేంద్ర ద బోల్కర్ గురించి అవగాహన కల్పించారు. జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కోశాధికారి రాజశేఖర్ రాహుల్ మాట్లాడుతూ సైన్సు మార్పును కోరుతుందని, ప్రగతిని ఆమోదిస్తుందన్నారు. శాస్త్రీయ అవగాహనతోనే మూఢనమ్మకాలను తగ్గించవచ్చు న్నారు. స్వాములు బాబాలను నమ్మవద్దని చెప్పారు. జిల్లా పరిశ్రమల శాఖ విశ్రాంత మేనేజర్ జి గోపాల్ మాట్లాడుతూ సాంకేతికతను వినియోగించుకోవడంతోపాటు ఎదురయ్యే ఆటంకాలను అధిగమించేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త, కార్యక్రమ కన్వీనర్ వెంకట రామిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చైతన్యవంతమై సమాజా న్ని ప్రభావితం చేయాలన్నారు. డా.కల్పన మాట్లాడుతూ మూఢనమ్మకాలు పట్ల చైతన్యం కలిగిస్తూ, విద్యార్థుల్లో శాస్త్రీ య దృక్పథాన్ని పెంపొందించారు. ఈ సందర్భంగా శాస్త్రీ య అవగాహన పెంపొందించే పలు చైతన్య కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక ప్రతినిధులు సునీత, సరస్వతి, బాలబయన్న, (జిల్లా ప్రధాన కార్యదర్శి) వెంకటేశ్వర్లు, శివరాం, కిరణ్, గంగాధర్ రెడ్డి, కామేశ్వరమ్మ, శివరాం, పాల్గొన్నారు.

గ్రామసభలను బాధ్యతగా చేపట్టాలి : ఎంపిడిఓ

విశాలాంధ్ర – రైల్వేకోడూరు: మండలంలో 23న శు క్రవారం చేపట్టే గ్రామ సభలను సంబంధిత అధికారులు బాధ్యతగా చేపట్టాలని ఎంపిడిఓ జాషువా పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా కలెక్టర్ చామకూరి శ్రీధర్, జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ పాల్గొంటా రన్నారు.23 తారీఖున ఒకే రోజు 22 గ్రామపంచా యతీలలో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిర్వహణపై ప్రత్యేక గ్రామసభలు నిర్వహించడం జరుగుతుందన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం పై అవగాహన కార్యక్రమం జరుగు తుందన్నారు. సదరు గ్రామసభలకు ప్రజా ప్రతినిధులు, రైతులు, స్వయం సహా యక సంఘాల సభ్యులు, అధికారులు తప్పకుండా హాజరు కావాల న్నారు. గ్రామసభల పనితీరుపై జిల్లా అధికారులు ఆకస్మిక తనిఖీలు చేస్తారన్నారు.

సినిమా తరహాలో చేజింగ్.. స్మగ్లర్లు పరార్

డస్టర్ వాహనం స్వాధీనం

విశాలాంధ్ర – సుండుపల్లె : ఎర్రచందనం అక్రమంగా తరలించేందుకు డస్టర్ వాహనంలో స్మగ్లర్లు సుండుపల్లె మీదగా అడివిలోకి చొరబడేందుకు ప్రయ త్నాలు జరుగుతు న్నాయని ముంద స్తుగా సమాచారం రావడంతో వారిని పట్టుకునే ప్రయత్నం లో పరార్ అయినట్లు సానిపాయి రేంజర్ చంద్రశేఖర్ రెడ్డి మంగళవారం తెలిపారు. సోమ వారం సాయంత్రం 6 గంటల సమయంలో పీలేరు రహ దారి నుండి సుండుపల్లె మీదగా అడవిలోకి ప్రవేశం చేందుకు 6 మంది ప్రయత్నించారని అన్నారు. వారిని వెంబడించగా ఎదురుగా వచ్చిన ఒక ద్విచక్ర వాహ నాన్ని ఢీకొని, ఫారెస్ట్ సిబ్బంది వాహనాన్ని ఆపుతున్న ఆపకుండా 5 మంది స్మగ్లర్లు వానరాచపల్లి సమీపంలో తప్పించు కున్నట్లు తెలిపారు. ఒక వ్యక్తి వాహనాన్ని తీసుకొని పారి పోతుండగా రాయచోటి సమీపంలో గంగోత్రి ఫ్యాక్టరీ వద్ద గుంతలో వాహనా న్ని దింపి పరారయ్యారని అన్నారు. పరారై న వారికోసం ఫారెస్ట్ అధికా రులు గాలిస్తున్నట్లు తెలిపారు. వారి వద్ద నుండి ఏపీ26 బిఏ 2902 నెంబరు గల ఒక డస్టర్ వాహనం, 5 గొడ్డళ్లు, ఒక రంపం, 8 చిన్నచిన్న బియ్యం ప్యాకెట్లు, ఆరు బ్యాగులు, ఇతర సామాగ్రి స్వాధీనం చేసుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఎస్ఓ రజిని, డిఆర్ఓ రమేష్ బాబు, ఫారెస్ట్ సిబ్బంది సునీర్ తదితరులు పాల్గొన్నారు.

పోలీసుల అదుపులో కేబుల్‌వైర్ల దొంగలు

విశాలాంధ్ర–లింగాల: రైతు పొలాలల్లో విద్యుత్ మోటార్లకు అమర్చిన కేబుల్‌వైర్లను దొంగలించిన ఇరువురు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు ఎస్ఐ మధుసూదన్‌రావు తెలిపారు. రైతుల కథనం మేరకు వివరాలిలా వున్నాయి. లింగాల మండలం అంబకపల్లె గ్రామంలో మంగళవారం అనుమానాస్పదంగా పొలాలల్లో సంచరిస్తున్న ముగ్గురు వ్యక్తులను చూసి రైతులు ఎవరు మీరు అని ప్రశ్నించారు. భయపడిన ఆ ముగ్గురు వ్యక్తులు ద్విచక్ర వాహనంలో పరారయ్యేందుకు ప్రయత్నిం చారు. వెంటనే అప్రమత్తమైన రైతులు వారిని పట్టుకునే నిమిత్తం ద్విచక్ర వాహనాన్ని వెంబడించారు. ఈ సమాచారాన్ని మరింత రైతులకు ఫోన్ ద్వారా చేరవేశారు. దీంతో మిగిలిన రైతులు కూడా దొంగలను వెంబడించారు. ముదిగుబ్బ ఘాట్‌రోడ్డుపైన వారిని రైతులు అడ్డగించి పట్టుకున్నారు. వారి వద్ద కేబుల్‌వైరును కాల్చి చుట్టచేసిన కాపర్‌వైరును రైతులు గమనించారు. వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వడంతో హుటాహుటిన ఘాట్ వద్దకు పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పట్టుకునే క్రమంలో ముగ్గురిలో ఒకరు పరారుకాగా ఇద్దరిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మురారిచింతల, అంబకపల్లె, దిగువపల్లి గ్రామాల్లో గత పదిరోజులుగా పలువురు రైతులకు చెందిన కేబుల్‌వైర్లను దొంగలించినట్లు రైతులు వెల్లడించారు. కేబుల్‌వైర్లు అపహరించే ప్రయత్నం చేసిన వారు సత్యసాయి జిల్లా పుట్టపర్తి ప్రాంతాల వాసులుగా అనుమానిస్తున్నారు. నిందితులను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు ఎస్ఐ మధుసూన్‌రావు వెల్లడించారు.

నేడు వాణిజ్య పన్నుల కార్యాలయం ప్రారంభం

విశాలాంధ్ర–పులివెందుల: పులివెందల పట్టణంలోని స్థానిక మిట్టమల్లేశ్వర స్వామి ఆలయం ఎదురుగా 21వ తేదీన వాణిజ్య పనుల శాఖ నూతన కార్యాలయంను (స్టేట్ జీఎస్టీ ఆఫీసు) ఆ శాఖ ఉన్నతాధికారులు ప్రారంభించనున్నారు. 20 సంవత్సరాల తర్వాత మొట్టమొదటిసారిగా పులివెందుల లో ఈ కార్యాలయం ప్రారంభించడం విశేషం.పులివెందుల నందు ఈనెల21 తేదీన బుధవారం నాడు ఉదయం 11 గంటలకు స్టేట్ జీఎస్టి శాఖ అధికారులు ఈ కార్యాలయాన్ని లాంఛ ప్రారంభిస్తారు. ఈ కార్యక్రమం నందు వ్యాపారస్తులు, వివిధ వాణిజ్య సముదాయ ప్రతినిధులు, పలు సంస్థల ప్రతినిధులు అందరూ పాల్గొని జయప్రదం చేయవలసిందిగా పులివెందుల ఆడిటర్ల అసోసియేషన్ వారు, వాణిజ్య పనుల శాఖ అధికారులు ఒక ప్రకటనలో కోరారు.

ఇంట్లో నగదు చోరీ

డాగ్ స్క్వాడ్, క్లూస్ టీమ్ తో తనిఖీ

విశాలాంధ్ర – సుండుపల్లె : సుండుపల్లె లోని ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు వెనుక భాగం కార్తికేయ నగర్ లో ఇంట్లో దొంగతనం జరిగినట్లు బాధితులు ఫిర్యాదు చేసినట్లు రాయచోటి రూరల్ సీఐ తులసి రామ్ తెలిపారు. ఈనెల 13వ తేదీన తణుకు అంజనమ్మ చంద్రశేఖర్ దంపతులు బెంగళూరులో తమ బంధువులు వరలక్ష్మి వ్రతం చేస్తున్నారని వెళ్లారు. ఇంటిలో ఎవరూ లేకపోవడంతో దొంగతనం జరిగినట్లు సోమవారం రాత్రి ఇంటి పక్కన ఉంటున్న వారు గుర్తించి ఫోన్ ద్వారా సమాచారం బాధితులకు తెలియజేశారన్నారు. ఈ మేరకు బాధితురాలు అంజనమ్మ ఇచ్చిన సమాచారం మేరకు డాగ్ స్క్వాడ్, క్లూజ్ టీమ్‌తో తనిఖీ చేయడం జరిగిం దన్నారు. ఈమెకు బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు సుండుపల్లి ఎస్సై శ్రీనివా సులు కేసు నమోదు చేశారు. శుక్రవారం జరిగిన దొంగతనం ఈ దొంగతనం రెండు ఒకటే రోజు జరిగినట్లు పోలీసులు తెలిపా రు. రెండు కుటుంబాలు ఒకే సామాజిక వర్గానికి చెందిన వ్యక్తులు కావడం పలు అనుమానాలకు దారితీ స్తోంది. ఈ మేరకు సీఐ పోలీసులు విచారణ నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమం లో ఏఎస్ఐ వెంకటరమణ, హెడ్ కానిస్టేబుల్ నాయక్ పాల్గొన్నారు.

సంజీవరాయుడికి ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర–ఒంటిమిట్ట : రెండో అయో ధ్యగా పేరుగాంచిన ఒంటిమిట్ట కోదండ రామాలయం ఎదురుగా ఉన్న సంజీవ రాయుడికి మంగళవారం టీటీడీ అధికారు లు ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారికి పట్టు వస్త్రాలు, గజమాలతో శోభాయమానంగా అలంకరించారు. అర్చకులు స్వామి వారికి అభిషేకాలు నిర్వహించారు. దర్శనార్థం భక్తులను అనుమతించి తీర్థప్రసాదాలు అందించారు.

మండల అధికారులను కలిసిన పార్లమెంటు ఉపాధ్యక్షులు

విశాలాంధ్ర - సుండుపల్లె : మండల కేంద్రం లో మంగళవారం తహసిల్దార్ దైవా దినం, ఎస్సై శ్రీనివాసులు లను రాజంపేట టిడిపి పార్లమెంటు ఉపాధ్యక్షుడు భగవాన్ సహాయ రెడ్డి మర్యాద పూర్వకం గా కలిసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారికి దృశ్యాలువాతో సన్మానించి మాట్లాడమన్నారు. ప్రజా, రైతు సమస్యల పరిష్కారం కోసం పనిచేయాలని కోరామన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మైనార్టీ సీనియర్ నాయకులు చాంద్ భాషా, ఖాజాబీర్, మల్లికార్జున, బాలకృష్ణ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

సీఐని కలసిన మండల టిడిపి నాయకులు

విశాలాంధ్ర - ఖాజీపేట : ఖాజీపేట మండల అప్ గ్రేడ్ పోలీస్ స్టేషన్ లో శనివారం సర్కిల్ ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన రామిశెట్టి మోహన్‌ను మంగళవారం సాయంత్రం మండల తెలుగుదేశం పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సిఐ మోహన్ ను శాలువతో సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ గతంలో మైదుకూరు పట్టణం లో మోహన్ సబ్ ఇన్స్పెక్టర్గా ఉన్నప్పుడు ప్రతి ఒక్కరికి అందు బాటులో ఉండి మంచి పేరు తెచ్చుకున్నారని ఇప్పుడు మన ఖాజీపేటకు రావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఖాజీపేట మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు తిప్పిరెడ్డి లక్ష్మిరెడ్డి, మాజీ ఉప మండలాధ్యక్షులు చంద్ర ఓబుల్ రెడ్డి, భాస్కర్ రెడ్డిలు , త్రిపురవరంకు చెందిన హరినాథ్ రెడ్డి, కునవారి పల్లి మామిళ్ళ కృష్ణారెడ్డి, దుంపలగట్టు ఇండ్ల సుబ్బారెడ్డి, రవి కుమార్ రెడ్డి, డాక్టర్ ఆసిఫ్ తదితరులు పాల్గొన్నారు.

నూతన పారిశ్రామిక విధానాన్ని రూపొందిస్తాం

(మొదటి పేజీ తరువాయి) తీసుకోవాలని తెలిపారు. పరిశ్రమల ఏర్పాటులో ముఖ్యమైన స్టాంపు డ్యూటీ తీసివేస్తే బాగుంటుందని సూచించారు. పరిశ్రమల ఏర్పాటుకు కొన్ని సంవత్సరాల పాటు టాక్స్ హాలిడేస్‌ను ప్రకటిస్తే ఎక్కువ పరిశ్రమలు ఏర్పాటు అవుతాయని సూచించారు. పెద్ద పెద్ద కార్పొరేట్ సంస్థలు మేధోసంపత్తి విధానాన్ని తమకు అనుగుణంగా మార్చుకుం టున్నాయని ఎంఎస్ఎంఈలను ఇబ్బంది పెడుతున్నా యని, దీనిపై తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఆంధ్రప్రదేశ్‌లో వీలైనన్ని ఎక్కువ పరిశ్రమలు తీసుకొచ్చేలా చర్యలు తీసుకుంటున్నారని ఇందులో భాగంగానే ఈ సమావేశాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. అన్నమయ్య జిల్లాలో భూమి అందుబాటులో ఉందని, చదువుకున్న విద్యావంతులు, నైపుణ్యత కలిగిన కార్మికులు ఎక్కువగా ఉన్నారని, వీరందరికీ తగినన్ని ఉద్యోగాలు కల్పించాలంటే మన జిల్లా యొక్క బలాలు బలహీనతలను దృష్టిలో పెట్టుకొని పారిశ్రామిక విధానాన్ని రూపొందించా లన్నారు. మన జిల్లాలో టమాటో, అరటి, మామిడి వంటి పళ్ళ ఉత్పత్తి చాలు ఎక్కువగా ఉంటుందని, ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలను ఎక్కువగా ఏర్పాటు చేస్తే మన జిల్లా నుంచి పారిశ్రామిక ఉత్పత్తి పెరుగుతుందని తెలిపారు. పర్యాటక శాఖను కూడా ఒక పరిశ్రమలాగా భావించి మన జిల్లాలో యువతకు ఉద్యోగాలు కల్పించవచ్చు అన్నారు. జిల్లా పరిశ్రమల ప్రోత్సాహ కమిటీ సభ్యుల సలహాలను సూచనలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని సమస్యలను పరిష్కరించే విధంగా నూతన విధానాన్ని రూపొందించడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల శాఖ అధికారి సూరిబాబు, జిల్లా పరిశ్రమల ప్రోత్సాహ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

పోరుమామిళ్ల తైక్వాండో క్రీడాకారులు జాతీయ స్థాయికి ఎంపిక

విశాలాంధ్ర- పోరుమామిళ్ల రూరల్ : ఈనెల 17, 18 తేదీలలో విజయనగరంలోని రాజీవ్ స్టేడియంలో రాష్ట్రస్థాయి జూనియర్స్ మరియు సీనియర్స్ తైక్వాండో ఛాంపియన్ పోటీల లో పోరుమామిళ్ల నుండి ఐదుగురు క్రీడాకారులు జాతీయస్థాయికి ఎంపికైనారు అని మాస్టర్ నాయబ్ రసూల్ తెలిపారు. ఈ పోటీలకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర మంత్రి కొండేటి శ్రీనివాస్ ఎమ్మెల్యే అతిథి గజపతి పాల్గొన్నారు. జూనియర్స్‌లో బంగారు పథకాలు సాధించినవారు సెప్టెంబర్ 7, 8 మరియు 9వ తేదీలలో ఉత్తర ప్రదేశ్ లోని ఆగ్రా నందు జాతీయ స్థాయి పోటీలలో పాల్గొంటారు సీనియర్స్ విభాగంలో బంగారు పతకాలు సాధించిన వారు తెలంగాణ లో అక్టోబర్ లో జరుగు జాతీయ స్థాయి పోటీలలో పాల్గొంటారు అని మాస్టర్ తెలిపారు. జూనియర్ విభాగంలో బంగారు బతకాలు సాధించిన వారు 63కేజీలలో మౌనిక 55 కేజీలలో ఖాసిం 68కేజీలలో లక్ష్మీ యోగి భరత్ 73 కేజీ సాయి కృష్ణ తేజ బంగారు పతకాలు సాధించారు. కాంస్య పథకాలు సాధించిన వారు 51కేజీలో ఆశిక్ 59కేజీలో అమర్నాథ్ 63కేజీలో సాజిద్ 78 కేజీలోచరణ్ తేజ సీనియర్స్ విభాగంలో 57కేజీలో సాయి ప్రీతి బంగారు పతకం రజత పథకాలు సాధించినవారు 74కేజీలో ఉస్మాన్ భాష 87కేజీలో కాశి బాబా కాంస్య పథకాలు సాధించినవారు 49కేజీలో కవిత 54కేజీలో గురు తేజ 58కేజీలో దిలీప్ 80కేజీలలో వెంకటనారాయణ పథకాలు సాధించారు. కడప జిల్లా తరపున కోచ్ మేనేజర్లుగా ఉస్మాన్ భాష, సుభాష్ పాల్గొన్నారని మాస్టర్ నాయబ్ రసూల్ తెలిపారు.

శాంతిభద్రతల విషయంలో సహకరించాలి

కూటమి నేతలతో ఎస్ఐ

విశాలాంధ్ర -మైలవరం: మండలంలోని వద్దిరాల గ్రామ పంచాయతీ లోని కూటమి నేతలు తలమంచిపట్నం సబ్ ఇన్స్పెక్టర్ గా సోమవారం బాధ్యతలు చేపట్టిన లక్ష్మీనా రాయణ ను మంగళవారం ఉదయం కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనం తరం సబ్ ఇన్స్పెక్టర్ లక్ష్మి నారాయణ మాట్లాడుతు గ్రామాలలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరిగితే వెంటనే తమ దృష్టికీ తీసుకురావాలని అలాగే శాంతి భద్రతల విషయం లో కూడా పోలీసు లకు సహకరించాలని తెలిపారు.కూటమి నేతలైన న్యాయవాది సూర్యాపేద్ది రాజు యాదవ్,కొండయ్య యాదవ్ పాపిరెడ్డి,వెంకట కృష్ణయ్య గౌడ్లు మాట్లాడుతూ శాంతి భద్రతల విషయం లో పూర్తి సహకారం అందిస్తామని ఎస్ఐకీ హామీ ఇచ్చారు. ప్రస్తుతం వద్దిరాల పంచా యతీ లోని వద్దిరాల, ధన్నావాడ, గొల్ల పల్లి గ్రామాలలో అధికార పార్టీ నేతలు సంయమనం పాటిస్తున్న ప్రతిపక్ష నేతలు తమను రెచ్చగొట్టేలా వ్యవ హరిస్తున్నారని ఎస్ ఐ దృష్టికి తీసుకువచ్చారు. ఎవరైనా గ్రామాల లో ఘర్షణ కు పాల్పడితే చట్టప్ర కారం కఠినంగా చర్యలు తీసుకుంటామని ఎస్ఐ స్పష్టం చేశారు. మట్కా జూదం, నాటు సారా వంటి విష యాలలో పోలీసులకు సమాచారం ఇచ్చిన వారి వివరా లు గోప్యంగా ఉంచుతామని తెలిపారు.ఎస్ ఐ ని కలసి న వారిలో వద్దిరాల పంచాయతీ కూటమి నేతలు నిలి కంఠ రెడ్డి, వెంపలకు బాలరాజు యాదవ్, అల్లంరాజు గంగాధర్, కైపా సుధీర్ షట్కారి ఓబులేసు ఉన్నారు.

ఉత్తమ ఫలితాలు సాధిస్తే ఉజ్వల భవిష్యత్తు

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లి: కష్టపడి చదివి ఉత్తమ ఫలితాలు సాధిస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని రాష్ట్ర రవాణా, క్రీడా యువజన శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాదరెడ్డి సోదరుడు మండిపల్లి నాగిరెడ్డి ట్రస్ట్ చైర్మన్ లక్ష్మీప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు.మంగళవారం స్థానిక అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాలలో ఇంటర్, ఐదవ తరగతి ఫ్రెషర్స్ డే నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా గురుకుల పాఠశాలలో గత కొంత కాలంగా తాగునీటితో విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వం అందించిన మినరల్ వాటర్ ప్లాంట్ చెడిపోయి తాగునీరుతో ఇబ్బందులు పడుతున్నామని విద్యార్థులు మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. తాగునీరు పాఠశాల చుట్టూ ప్రహరీ గోడ, ఆట స్థలం సమస్యలు మంత్రి దృష్టికి తీసుకెళ్లి సమస్యను వెంటనే పరిష్కరిస్తామని ఆయన హామీ ఇచ్చారు. మండల యువ నాయకుడు మాజీ ఎంపీటీసీ మద న్మోహన్ ఆరిపుల్లా,డాక్టర్ షఫినాయక్,జయ చంద్రారెడ్డి, వెంకట రామరాజు, కావలి ఆంజ నేయులు గురుస్వామి వెంకటేశ్వర్లు రాష్ట్ర దళిత వేదిక ఉపాధ్యక్షుడు ఓబులేసు టిడిపి యువ నాయకుడు చెన్న కృష్ణారెడ్డి ఇస్వర్దర్, కుర్చీలు,ఫ్యాన్లు అందజేస్తామని ముందుకు వచ్చారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్య ప్రదర్శనలు నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో టిడిపి కార్యకర్తల మహిళా మండలిఅధ్యక్షులు లలిత, మల్లికార్జున, పాల్గొన్నారు

..రాజంపేట మార్కెట్.!

(మొదటి పేజీ తరువాయి) ఇబ్బడి ముబ్బడిగా ధరలు పెంచుతున్నారు. నగరపాలక సంస్థ అధికారులు మార్కెట్లో జరుగుతున్న అక్రమాలపై కన్నెత్తి చూడటం లేదు. మార్కెట్ లీజులు వసూలు చేసుకునేందుకే నగరపాలక సంఘం అధికారులు పరిమితమయ్యారు. నగరపాలక, మార్కెటింగ్ శాఖల అధికారుల పర్యవేక్షణ నామమాత్రంగా కూడా లేక పోవడం గమనార్హం. దీంతో దళారులకు అడ్డంకి లేకుండా పోయిందని చెప్పడంలో సందేహం లేదు.

పొంతన లేని ధరలు..: రాజంపేట పట్టణ కేంద్రంలో ఉన్నటువంటి మార్కెట్లో ఉన్నటువంటి దుకాణాలలో ఒక దుకాణంలో ధరకు, మరో దుకాణంలో అమ్మే ధరకు పొంతన ఉండటం లేదని వినియో గదారులు అంటున్నారు. మార్కెట్లో దళారీ వ్యవస్థ నియంత్రించే వ్యవస్థ లేకపోవడంతో మార్కెట్ దళారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. కమీషన్ దుకాణాలు కూడా ఏవో కొందరి చేతుల్లోనే కేంద్రీకృతమై ఉండటంతో వారి వద్దకే కూరగాయలు తేవాల్సి వస్తుందని రైతులు అంటున్నారు. మధ్యవర్తుల వల్ల వల్ల రైతులు, రైతు వినియోగదారులు నష్టపోతున్నారు. రైతు బజారులలో విక్రయించే కూరగాయలు కూడా మార్కెట్ నుంచే వెళ్లడంతో మరింత గిరాకీ పెరిగింది. కొన్ని కూరగాయలు పెరిగినప్పుడు కృత్రిమ కొరత సృష్టించి అధిక ధరలకు అమ్ముతున్నారనే ఆరోపణలు ఉన్నాయి. గంటల వ్యవధిలోనే కూరగాయల ధరలకు రెక్కలు వస్తున్నాయి. కష్టపడి పండించిన రైతుకు ధర లభించక పోగా, వినియోగదారులు అధిక ధరలకు కూరగాయలు కొనుక్కోవాల్సిన దుస్థితి నెలకుంది.

కన్నెత్తి చూడని అధికారులు...: ఇలా అన్ని విధాలా కూరగాయల మార్కెట్లో రైతులకు, కొనుగోలుదారులు దోపిడీకి గురవుతున్నా అటు వైపు మార్కెట్ లీజు వసూలు చేసుకుంటున్న నగరపాలక సంస్థ అధికారులు కన్నెత్తి చూడటం లేదు. కూరగాయల రేటు దళారీలు నిర్ణయించటం రైతులను తీవ్రంగా నష్టపరుస్తున్నది. కూరగాయల రేట్లను మార్కెటింగ్ శాఖ నిర్ణయించాలి. కూరగాయల ఉత్పత్తికి అనుగుణంగా రేటు నిర్ణయిస్తారు. ఈ బాధ్యతల నుంచి జిల్లాలో మార్కెటింగ్ శాఖ తప్పుకుంది. ప్రతి కూరగాయల మార్కెట్ వద్ద హోల్‌సేల్, రిటైల్ కూరగాయల పట్టికను ముద్రించాల్సి వుంది. ఇది ఎక్కడా అమలు జరుగుతున్న దాఖలాలు లేవు. ధర ఏ ఒక్క మార్కెట్లో లో కూడా మార్కెటింగ్ శాఖ కూరగాయల ధరల నిర్ణయించక పోవటం గమనార్హం.

రోడెక్కిన వ్యాపారం.!: వ్యాపారులు నిబంధనలకు విరుద్ధంగా షాపులను వదిలేసి రోడ్ల మీద వ్యాపారాలు చేస్తున్నారు. దీంతో ట్రాఫిక్ అంతరాయంతో పాటు, వాహనదారులకు తీవ్ర ఇబ్బందులను కలిగిస్తోంది. సువిశాలమైన కూరగాయల మార్కెట్ లో ద్విచక్రవాహనం కూడా తిరగడానికి ఇబ్బంది కరంగా మారింది. మార్కెట్ సముదాయంలో సుమారు 100 కు పైగా షాపులు ఉంటే.. షాపుల్లో కూరగాయలు పెట్టుకొని అమ్ముకునే వారు పదుల సంఖ్యల్లో ఉంటే.. రోడ్ల మీద అమ్ముకునే వాళ్లు చాలా మంది ఉండటం గమనార్హం. తమకు ఆదాయం వస్తే చాలనుకుంటున్న నగరపాలక సంస్థ అధికారులు మార్కెట్ పై దృష్టి సారించడం లేదు.

దీంతో వ్యాపారులు ఇష్టానుసారంగా టెంట్లు వేసుకొని వ్యాపారాలు సాగిస్తున్నారు.అయితే వాస్తవంగా వ్యాపారులు తమ షాపులలోనే వస్తువులు పెటుకొని వ్యాపారాలు చేసుకోవాలి. కానీ అందుకు విరుద్ధంగా రోడ్ల మీద పెట్టుకొని వ్యాపారం చేస్తుండటంతో నడవడానికి కూడా వీలులేని విధంగా ఉంటుంది. రోడ్డెక్కిన వ్యాపారాలను నిరోధించాల్సిన నగరపాలక సంస్థ అధికారులు ఆ దిశగా దృష్టి సారించడం లేదు. తమకు ఆదాయం వస్తే చాలు అనుకుంటూ మార్కెట్ ను పూర్తిగా వదిలేశారు. ఈ మార్కెట్ ద్వారా నగరపాలక సంస్థకు ప్రతిసంవత్సరం రూ.50 లక్షలకు పైగా ఆదాయం వస్తుంది. అధికారుల అలసత్వాన్ని ఆసరాగా తీసుకున్న వ్యాపారులు రోడ్లకు అడ్డంగా పెట్టి వ్యాపారం చేసుకుంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని రైతులు, కొనుగోలు దారులు కోరుతున్నారు.

మూడు ఇసుక ట్రాక్టర్లు స్వాధీనం..!

విశాలాంధ్ర -సుండుపల్లె: అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న మూడు ట్రాక్టర్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. సుండుపల్లె మండలంలోని ముదంపాడు గ్రామపంచాయతీ పింఛ ప్రాజెక్ట్ దిగువ భాగంలో పింఛ నది నుండి ఇసుక ఆక్రమంగా తరలిస్తుండగా పట్టుకున్నట్లు పోలీసులు తెలిపారు.పట్టుబడ్డ 4 ట్రాక్టర్లను పోలీస్ స్టేషన్లో ఉంచారు. రొంపిచర్ల మండలం 3 ట్రాక్టర్లు,సుండుపల్లె తిమ్మాసముద్రం నుండి 1 ట్రాక్టర్ల పై సుండుపల్లె ఎస్సై ముత్యాల శ్రీనివాసులు కేసులు నమోదు చేశారు, ప్రతిరోజు ప్రాజెక్టు దిగువ భాగంలో నది నుండి, బహుదా నది నుండి ఇసుక తరలిస్తున్నట్లు స్థానిక రైతులు ఇచ్చిన సమాచారం మేరకు స్టేషన్ కు తరలించినట్లు తెలిపారు.

78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు దిగ్విజయం..ఎమ్మెల్యే షాజహాన్ బాషా

విశాలాంధ్ర-మదనపల్లి :పట్టణంలో మూడు రోజులుపాటు అట్టహాసంగా నిర్వహించిన ముందస్తు 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను జయప్రదం చేసిన ప్రతి ఒక్కరికి ఎమ్మెల్యే షాజహాన్ బాషా ధన్యవాదాలు చెప్పారు. మంగళవారం స్థానిక జ్ఞానాంబిక డిగ్రీ కళాశాల నందు దాతలకు, వేడుకలు విజయవంతం కావడానికి సహకరించిన పాఠశాలలు, కళాశాలల కరస్పాండెంట్లు,పార్టీ నాయకులను శాలువ, జ్ఞాపికలతో సన్మానించారు. జ్ఞానాంబిక డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ రాటకొండ గురు ప్రసాద్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ఎం.షాజహాన్ బాషా అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి స్వాతంత్ర దినోత్సవ వేడుకల కన్వీనర్లు డాక్టర్ ఎన్.సేతు, వెంకటరెడ్డి కళాశాలల అధినేత వెంకటరెడ్డి, మాజీ టౌన్ బ్యాంక్ చైర్మన్ నాదెళ్ల విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో అపుస్మా జిల్లా అధ్యక్షులు రఘునాథ్ రెడ్డి, విజయభారతి స్కూల్ కరస్పాండెంట్ డాక్టర్ ఎన్.సేతు, విద్యోదయ శ్రీనివాసులు నాయుడు, గౌతమ్ స్కూల్ కరస్పాండెంట్ లక్ష్మీ నారాయణ, వివేకానంద కృష్ణప్ప, మదనపల్లి జూనియర్ కాలేజ్ మహేశ్వర్ రెడ్డి, శ్రీసాయి చైతన్య జూనియర్ కళాశాల నిర్మల్ కుమార్ రెడ్డి, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సు పాస్‌ల పేరుతో దందా

ఆర్టీసీ 2వ డిపో వద్ద ఎఐఎస్ఎఫ్ ధర్నా

విశాలాంధ్ర-మదనపల్లె: అఖిలభారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ మదనపల్లి నియోజకవర్గ సమితి ఆధ్వర్యంలో మదనపల్లి ఆర్టీసీ బస్టాండ్ 2 వ డిపో బస్సు పాస్ కౌంటర్ వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అన్నమయ్య జిల్లా అధ్యక్షులు మాధవ్ మాట్లాడుతూ మదనపల్లి పరిసర ప్రాంతాల నుండి విద్యార్థులు వివిధ కళాశాలలకు, పాఠశాలలకు ఆర్టీసీ బస్సుల నుండి ప్రయాణం చేస్తున్నారు. అయితే వారికి బస్సు పాసు రుసుము చెల్లించి తీసుకుంటున్నారు.అయితే ఇక్కడ ఎపిఎస్ఆర్టీసీ నిర్ణయించిన రుసుము కంటే బస్ పాస్ కౌంటర్ సిబ్బంది అక్రమ వసూళ్లు విద్యార్థుల నుంచి చేస్తున్నారని అలాగే ఆన్లైన్ రిజిస్ట్రేషన్ పేరుతో అలాగే బస్సు పాస్ వెనుకల ప్రిన్సిపల్ సైన్, సిలు లేదని విద్యార్థుల నుండి దాదాపుగా 50 రూపాయలు వరకు వసూళ్లు చేస్తున్నారని, ఈ విద్యా సంవత్సరంలో 90% బస్సు పాసులు నమోదు అయ్యాయని దాదాపుగా రోజుకు 3000 నుంచి 4000 వరకు ఇక్కడున్న సిబ్బందికి ఆదాయం వస్తుందని అన్నారు. ధర్నా తగనంతరం 1వ పట్టణ డీఎంకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మదనపల్లి నియోజకవర్గ ఉపాధ్యక్షులు వినయ్, సహాయ కార్యదర్శి కమలాకర్ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు శ్రీనాథ్,భాను ప్రసాద్, ఉపాధ్యక్షులు మహేష్,షారుక్, బాలాజీ,మనోజ్,శ్రీకాంత్, సాయి, కిరణ్,కిషోర్ ఏఐఎస్ఎఫ్ పట్టణ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రాజకీయాల్లో సువర్ణాక్షరాలతో లిఖించదగిన పేరు రాజీవ్ గాంధీ

విశాలాంధ్ర-మదనపల్లె: భారదేశ రాజకీయాల్లో సువర్ణాక్షరాలతో లిఖించదగిన పేరు భారతరత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ. ఎనభై దశకంలోనే కంప్యూటరీకరణ, టెలీ కమ్యూనికేషన్ కు అధిక ప్రాధాన్యం ఇచ్చిన దార్శనికుడు రాజీవ్ గాంధీ అని ఆయన దేశం కోసం బలిదానమిచ్చిన మహోన్నత వ్యక్తని మదనపల్లె కాంగ్రెస్ నేత షేక్ రెడ్డీ సాహెబ్ స్పష్టం చేశారు. మంగళవారం రాజీవ్ గాంధీ జయంతిని పురస్కరించుకొని ఇందిరానగర్ లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన చిత్ర పటానికి ఘన నివాళి అర్పించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రేణులతో కలసి దివంగత ప్రధాని రాజీవ్ గాంధీకి నివాళులు అర్పించిన రెడ్డీ సాహెబ్ ఆయన ఔన్నత్యాన్ని, దార్శనికతను, త్యాగ నిరతి, మానవతావాదాన్ని వేనోళ్ల కొనియాడారు.

రెవెన్యూ సదస్సులతో భూ బాధితులకు సత్వర న్యాయం

విశాలాంధ్ర-మదనపల్లి : రెవెన్యూ సదస్సుల ద్వారా భూ బాధితులకు సత్వర న్యాయం జరుగుతుందని అన్నమయ్య జిల్లా టీడీపీ అధ్యక్షుడు చమ్మర్థి జగన్మోహన్ రాజు పేర్కొన్నారు. మంగళవారం నిమ్మనపల్లి సర్కిల్లోని టిడిపి కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు.మదనపల్లె ఫైళ్ళ దగ్ధం ఘటన కేసులో రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన వైసిపి నాయకులు భూ ఆక్రమణలు, భూ దందాలు కనువిప్పు కల్పించిందన్నారు. ఈ సంఘటన జరగకముందు రాష్ట్రంలోని పలు కార్యాలయాల్లో ఫైళ్లను దగ్ధం చేసేందుకు ప్రయత్నం చేశారన్నది తేటతెల్ల మౌతోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న మనభూమి, మన హక్కు- చంద్రన్న తోడు అనే ఈ గొప్ప కార్యక్రమం ద్వారా ప్రతి ఒక్క భూ బాధితుడికి న్యాయం చేకూర్చడంతో పాటు అన్యాక్రాంతం అయిన ప్రభుత్వ భూములను సైతం తిరిగి రాబడతామని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆర్జే వెంకటేష్, నాయకులు యాలగిరి దొరస్వామి నాయుడు, సురేంద్ర యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

మిట్స్‌లో రీసెర్చ్ ఇంటర్న్‌షిప్‌లో జపనీస్ విద్యార్థులు

విశాలాంధ్ర-మదనపల్లె:అంగళ్ళులోని మిట్స్ ఇంజినీరింగ్ కళాశాలకు ఇద్దరు జపనీస్ విద్యార్థులు సుజుకి షోటా, ఉసామిలు రెండు వారాల పాటు కళాశాలలో ఇంటర్న్షిప్‌లో పాల్గొన్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్ అన్నారు. ఐజు విశ్వవిద్యాలయంలో చదువుతున్న విద్యార్థులు తమ కళాశాలలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డేటా సైన్స్ విభాగంలో రెండు వారాల పాటు రీసెర్చ్ ఇంటర్న్‌షిప్‌లో పాల్గొనట్లు ఆయన అన్నారు. బెంగుళూరు, చిత్తూరు, వెల్లూరు చుట్టుపక్కల భారతీయ నగరాల్లో ట్రాఫిక్ పరిస్థితులను విశ్లేషించే పనిలో ఈ విద్యార్థులు పాల్గొన్నట్లు ఆయన అన్నారు. ఈ విద్యార్థులతో పాటు ప్రొఫెసర్, డాక్టర్ ఉదయ్ కిరణ్ రేజ్, ఐజు రీసెర్చ్ సెంటర్ క్లస్టర్(బి) నాయకులు, ఐజు విశ్వవిద్యాలయం జపాన్ ఈ విద్యార్థులతో కలిసి ఉన్నారని ఆయన అన్నారు. తమ కళాశాల నుంచి ఇదివరకే ఇద్దరు విద్యార్థులు ఐజు విశ్వవిద్యాలయం లో ప్రొఫెసర్, డాక్టర్ ఉదయ్ కిరణ్ రేజ్ తో కలిసి పరిశోధన ఇంటర్షిప్ లో పాల్గొన్నట్లు ఆయన అన్నారు. కొత్త విషయాలు నేర్చుకున్న సుజుకి షోటా మరియు ఉసామిలను కరెస్పాండంట్ డాక్టర్ యెన్. విజయ భాస్కర్ చౌదరి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల, ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్, డీన్ ఇంటర్నేషనల్ రిలేషన్స్ డాక్టర్ శ్రీమంత బసు, సీనియర్ మేనేజర్ విజయలక్ష్మిలు అభినందనలు తెలిపారు.

న్యాయం చేయండి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : పులివెందుల హౌసింగ్ బిల్డింగ్ సొసైటీలో సభ్యత్వం కలిగిన తమకు ఇంటి ప్లాటు కేటాయించకుండా మోసం చేసిన వారినుండి తమకు తగిన న్యాయం చేయాలని బాధితురాలు రోజలిన్ కోరారు.మంగళవారం ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడారు. తాను పులివెందుల ప్రాంతంలో పనిచేస్తూ పదవీ విరమణ చేయడం జరిగిందన్నారు. భవిష్యత్తులో స్వంతిల్లు ఉండాలన్న ఉద్దేశ్యంతో 1991లోనే తాను సొసైటీకి ప్లాట్‌కు డబ్బులను కట్టడం జరిగిందన్నారు. తొలుత డబ్బులను రాబట్టిన సొసైటీ నిర్వాహకులు ప్లాట్ కేటాయించకుండా పలుమార్లు తిప్పుకోవడం జరిగిందన్నారు. ప్లాట్లకు సంబంధించి ముందుగా డబ్బు చెల్లించిన వారికి కేటాయింపులు జరపాల్సి ఉండగా రోజలిన్‌కు తీవ్ర అన్యాయం చేశారన్నారు. కాల క్రమంలో కొన్ని రోజులకు ఇప్పటికే ప్లాట్ల కేటాయింపు పూర్తయిందని చెబుతూ చేతులు దులుపుకోవడం దారుణమన్నారు. ఈ విషయంగా కలెక్టర్‌కు సైతం ఫిర్యాదు చేశామని, ఈ అంశాన్ని జిల్లా ఎస్పీకి విన్నవించాలని నిర్ణయం జరిగిందన్నారు. ఇటువంటి తరుణంలో పులివెందుల హౌస్ బిల్డింగ్ సొసైటీని రద్దు చేయాలని కోరుతున్నామన్నారు. ఈ విషయంగా బాధితురాలికి న్యాయం చేయని పక్షంలో సొసైటీపై కోర్టును ఆశ్రయించేందుకు తాము సిద్దంగా ఉ న్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాధితురాలి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు పాల్గొన్నారు.కాంగ్రెస్ పార్టీ ఎస్సి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లెల విజయబాస్కర్,భానుమూర్తి, ప్రసాద్, పాల్గొన్నారు.

పాదయాత్రలో సంఘీభావం తెలిపిన రాహుల్ రెడ్డి

విశాలాంధ్ర- గాలివీడు: తిరుమలకు పాదయాత్రగా వెళుతున్న టీడీపీ నాయకులు కసిరెడ్డి వెంకటశివారెడ్డిని కలసిన మండిపల్లి రాహుల్ రెడ్డి సంఘీభావం తెలిపారు. మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఎమ్మెల్యేగా గెలవడంతో కాలినడకన తిరుమలకు వెళ్లి మొక్కును చెల్లించుకునే క్రమంలో రెండవరోజు పాదయాత్ర దేవపట్ల వద్దకు చేరుకోగా మార్గమధ్యంలో శివారెడ్డిని దుశ్శాలువా, పూలమాలలతో సత్కరించి కొంతదూరం పాదయాత్రలో నడకసాగించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాయచోటి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించే సమర్ధవంతమైన నాయకుడు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అని కొనియాడారు.ఎంతో నమ్మకంతో మంత్రి పదవి ఇచ్చి గౌర వించిన టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు నమ్మకాన్ని నిలబెట్టేలా నియోజకవర్గ ప్రజల రుణం తీర్చుకుంటా మన్నారు.ఈకార్యక్రమంలో టీడీపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

నాటు సారా విక్రయిస్తున్న వ్యక్తి అరెస్ట్

విశాలాంధ్ర-మదనపల్లె: నాటు సారా విక్రయిస్తున్న వ్యక్తిని అరెస్టు చేసినట్లు మదనపల్లె సెబ్ సీఐ రమేష్ రెడ్డి తెలిపారు. బసినికొండలో ఉంటున్న డి.చిన్నయ్య(48)కొంత కాలంగా నాటు సార స్థానికులకు విక్రయిస్తున్నట్లు డిటిఎఫ్ ఎస్ఐ హేమకుమార్‌కు సమాచారం అందిందన్నారు. వెంటనే సిబ్బందితో వెళ్లి చిన్నయ్య ఇంట్లో సోదాలు జరపగా అమ్మకానికి సిద్ధంగా ఉన్న15 లీటర్ల నాటు సారా పట్టుబట్టడంతో సీజ్ చేసి, అరెస్టు చేశామని సీఐ తెలిపారు.

ప్రతి ఒక్కరు బాధ్యతగా వ్యవహరించాలి:వన్‌టౌన్ సిఐ చాంద్ బాషా

విశాలాంధ్ర-మదనపల్లి : సమాజంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని వన్ టౌన్ సిఐ చాంద్ బాషా పట్టణ ప్రజలకు సూచించారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన మాట్లా డుతూ అన్నమయ్య జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు, అడిషనల్ ఎస్పీ రాజ్ కమల్, మదనపల్లి డి.ఎస్.పి కొండయ్య నాయుడు ల ఆదేశాల మేరకు ప్రతి శని, ఆదివారాల్లో ద్విచక్ర వాహనదారులకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. కావున పోలీస్ శాఖ సూచనలు పాటించి ప్రమాదాల నివారణకు ద్విచక్ర వాహనదారులు సహకరించాలన్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా వ్యవహరిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ప్రజల సమస్యలు తెలుసుకునేందుకే ప్రజా దర్బార్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగరంలోని ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు మంగళవారం కడప నగరంలోని ద్వారకా నగర్‌లో ఎంఎల్‌ఏ నివాసం లో టీడీపీ జిల్లా అధ్యక్షులు, పొలిట్ బ్యూరో సభ్యులు రెడ్డెప్పగారి శ్రీనివాస రెడ్డి కడప శాసనసభ్యురాలు ఆర్ మాధవి ప్రజాదర్బార్ నిర్వహించారు. ప్రజా సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను స్వీకరించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న మని తెలిపారు. వచ్చిన ఫిర్యాదులను పరిశీలించి సంబంధిత అధికారులకు పంపి బాధితులకు న్యాయం జరిగేలా చూస్తామని తెలిపారు.

వృద్ధాశ్రమంలో అన్నదానం

విశాలాంధ్ర-రామాపురం: లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో రెడ్డి చర్ల జయరామ 3 వ వర్ధంతి సందర్భముగా కుమారుడు రెడ్డి చర్ల గంగాధర ఆర్థిక సహాయంతో రామాపురం మండలం బండపల్లి పంచాయతీ ప్రేమాలయం మంగళవారం ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం గొప్ప పుణ్యకారం మని అధ్యక్షుడు లైన్ శివారెడ్డి అన్నారు. అనంతరం దాత రెడ్డి చర్ల గంగాధర మాట్లాడుతు మా తండ్రి రెడ్డి చర్ల జయరామ 3 వ వర్ధంతి సందర్భంగా ప్రేమాలయం ఆశ్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించామజరిగిందని అన్నారు.

న్యాయం చేయండి..బాధితురాలు సుజాత

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ప్రజలకు పరిపాలన అందుబాటులో ఉండేందుకు గత ప్రభుత్వం గ్రామ సచివాలయం ఏర్పాటు చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్న ఉద్దేశంతోనే గ్రామ సచివాలయాలు ఏర్పాటు చేసినప్పటికీ సచివాలయాల చుట్టూ తిరిగిన ఫలితం లేదని కమిషనర్ చొరవ తీసుకొని న్యాయం చేస్తారని బాధితురాలు జి సుజాత ఆవేదన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ. 6 నెలల క్రితం దేవుని కడప ప్రాంతంలో కడియం సుబ్బరాయుడు వద్దనుండి ఇంటిని కొనుగోలు చేశానని తెలిపారు. దేవుని కడప సచివాలయంలో ఇంటి పన్నులో పేరు మార్చుకునేందుకు ఐదు నెలల క్రితం టి టి పి ఆర్ కొరకు అప్లై చేసుకున్నానని తెలిపారు. అక్కడ పనిచేస్తున్న సచివాలయ అడ్మిన్ మీ అప్లికేషన్ అప్లోడ్ చేశానని చెబుతూ 5 నెలలు కాలం గడుపుతూ వచ్చిందని వాపోయారు.చివరకు19. వ తేదీన అప్లై చేసి కార్పొరేషన్ కి వెళ్లి కలవాలంటూ సలహా ఇచ్చారని తెలిపారు. కమిషనర్ దయచేసి మా డాక్యుమెంట్ల ప్రకారం ఇంటి పనులో పేరు మార్పించాలని ఆమె కోరారు.

రెడ్డిచెర్ల ధనంజయ మాతృ మూర్తికి ఘన నివాళులు

విశాలాంధ్ర - సుండుపల్లి : మండల కేంద్రానికి సమీపంలోని గుట్ట కాడ బలిజపల్లెలో రెడ్డిచెర్ల ధనంజయ తల్లి రెడ్డిచెర్ల వెంకటలక్ష్మమ్మ అనారోగ్యంతో మృతి చెందింది, భౌతిక కాయానికి సందర్శించి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు,అకేపాటి అనిల్ రెడ్డి,యర్రపురెడ్డి అజయ్ రెడ్డి,యర్రపురెడ్డి శివరాంరెడ్డి,వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు, అన్ని పార్టీల నాయకులు, చుట్టుపక్కల గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి ఘన నివాళులు అర్పించారు.

ఉప ముఖ్యమంత్రి పాల్గొనే ప్రాంతంలోని విద్యుత్ లైన్లను పరిశీలించిన ఎస్ఇ

విశాలాంధ్ర - రైల్వే కోడూరు : రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ పర్యటించే ప్రాం తాలలోని మైసూరు వారిపల్లి గ్రామ పంచాయతీలో విద్యుత్ సరఫరాపై మంగళవారం క్షేత్రస్థాయిలో ఉమ్మ డి వైయస్సార్ కడప జిల్లా విద్యుత్ శాఖ సూపరింటెండెంట్ ఇంజ నీర్ ఎస్ రమణ విద్యుత్ లైన్లను, ట్రాన్స్ ఫార్మర్లను పరిశీలిం చారు. ఉప ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ఏక్కడ ఏలాంటి అసౌక ర్యం కలగకుండా ఉండేందుకు ముందస్తు చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు.మొదటి విడతలో భాగంగా ప్రభుత్వ కార్యా లయాలకు బిగిస్తున్న స్మార్ట్ విద్యుత్ మీటర్ ను పరిశీలించారు. ఫారెస్టు గెస్ట్ హౌస్ కు బిగించిన స్మార్ట్ మీటర్ ను పరిశీలించారు. ఎంత విద్యుత్ ను వృధా చేస్తున్నాం అన్ని విషయాలను తెలుసుకొని అరికట్టుకోవచ్చు న్నారు.ఈ కార్యక్రమంలో రాజంపేట డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రాజశేఖర్ రెడ్డి, కోడూరు డిప్యూటీ ఎగ్జిక్యూ టివ్ ఇంజనీర్ ఎం భాస్కర్ రావు, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ యోగానంద్, ఆకేపాటి కిరణ్‌కుమార్, వారి సిబ్బంది పాల్గొన్నారు.

జిల్లా ఎస్.పి వి.హర్షవర్ధన్ రాజు ఆదేశాలతో

వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్స్‌ను సందర్శించిన మహిళా పోలీసులు

విశాలాంధ్ర -కడప : కడప నగరంలోని 13 కళాశాల విద్యార్థినుల ప్రైవేట్, వర్కింగ్ విమెన్స్ హాస్టల్స్‌ను సందర్శించి సమస్యలు అడిగి తెలుసుకున్న మహిళా ఎస్.ఐలు, మహిళా పోలీసు సిబ్బంది. కడప నగరంలోని కళాశాల విద్యార్థినుల ప్రైవేట్, వర్కింగ్ ఉమెన్స్ హాస్టళ్లను మంగళవారం సాయంత్రం మహిళా ఎస్.ఐలు జ్యోతి, లక్ష్మి, శాంతమ్మ, హైమావతి,నస్రీన్, మహిళా పోలీసు సిబ్బంది సందర్శించారు. సుదూర ప్రాంతాల నుండి వచ్చి ఉన్నత విద్య, ఉద్యోగ నిమిత్తం ఉంటున్న మహిళలు, విద్యార్థినుల సమస్య లను అడిగి తెలుసుకున్నారు. కళాశాలలో, లేదా ఉద్యోగం చేస్తున్న కార్యాలయంలో ఏమైనా సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావాలని, అన్ని వేళలా అందుబాటులో ఉంటూ సమస్యలు పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు.

నేను ఏ తప్పు చేయలేదు..నాపై టిడిపి ఆరోపణలు చేయడం తగదు..సర్పంచ్ హబీబ్

విశాలాంధ్ర-పీలేరు: నేను ఏ తప్పు చేయలేదు నాపై టిడిపి నాయకులు ఆరోపణలు చేయడం తగదని పీలేరు పంచాయతీ సర్పంచ్ హబీబ్ బాషా అన్నారు. మంగళవారం సర్పంచ్ స్వగృహంలో 20 మంది వార్డు సభ్యులతో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వ హయాంలో అప్పటి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ. మిద్దున్ రెడ్డి ఆశీస్సులతో పీలేరు ప్రజల ఆండదండల సహాయ సహకారాలతో పీలేరు సర్పంచ్ గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారని తెలిపారు. తను రెండున్నార సంవత్సరాల కాలవ్యవధిలో సర్పంచ్ గా పీలేరు పంచాయతీని అభివృద్ధి పథంలో నడిపించానని ఎటువంటి అవినీతికి పాల్పడలేదని తెలిపారు. తను రెండున్నర సంవత్సరాల కాలవ్యవధుల సర్పంచ్ గా ఉన్నప్పుడు టిడిపి నాయకులే యువకుడు మంచి ఉత్సాహవంతుడు పంచాయతీ అభివృద్ధి విషయంలో ముందుకు వెళుతున్నాడని ఆనాడు వారి నోటితోనే వారు పొగడారని ప్రస్తుతం పంచాయతీలో మూడు కోట్ల మేర అవినీతి జరిగిందని ఇందులో సర్పంచ్ పదవికి అనర్హుడని అనడం బాగా లేదని అన్నారు. పీలేరు పట్టణంలోని పలు వీధులలో కాలువలు రోడ్లు వీధి దీపాలు కార్మికులకు కాస్మోటిక్స్ ప్రతి నెల ఒకటో తేదీన జీతాలు ప్రతిదీ ఎం బుక్ ద్వారా తమ బోర్డు సభ్యుల ఆమోదం పొంది ప్రతి ఒక్కరికి న్యాయం చేశామని తెలిపారు. తరువాత కొన్ని అనివార కారణాలవల్ల తను సర్పంచ్ పదవికి సెలవు పెట్టి వెళ్లానని ఆ తర్వాత 11 నెలల పాటు పీలేరు సర్పంచ్ గా జినత్ ఉన్నారని తెలిపారు. అటు పిమ్మట సెలవు అనంతరం కేవలం మూడు రోజులు మాత్రమే సర్పంచ్ గా భాద్యతలు చేపట్టడం జరిగిందని అప్పటికే టిడిపి నాయకులు తనపై నింద ఆరోపణలు చేయడం తగదని తెలిపారు. తాగునీటికి శాశ్వత మార్గం చూపించిన ఏకైక సర్పంచ్ గా తాను రికార్డు ఎక్కానని అందుచేత తనకు పీలేరులో ఆదర్శ సర్పంచ్ గాను మిలిటరీ వాళ్లు ద బెస్ట్ సర్పంచ్ గా అవార్డులు కూడా ఇవ్వడం జరిగిందని తెలిపారు. అధికారుల దృష్టిలో ఒక కోటి 40 లక్షల రూపాయలు తో ఆడిట్ అయిందని ఇందుకు సంబంధించిన ఎం బుక్ ద్వారా ఆమోదం పొందినటువంటి పత్రాలు కూడా జిల్లా కలెక్టర్కు డి ఎల్ పి ఓ కు అందివ్వడం జరిగిందని తెలిపారు 15వ పంచవర్ష ప్రణాళిక కు పీలేరు పంచాయతీకి ఒక కోటి 80 లక్షల రూపాయలు విడుదల అయ్యాయని అది 11 నెలల కాలవ్యవధిలో ఉన్న సర్పంచ్ హయాంలో అయిందని తెలి పారు. అలాగే తమ పీలేరు ప్రజలు రాజంపేట నియోజ కవర్గ ప్రజల ఆశీస్సులతో మూడోసారి ఎంపిగా ఎంపికైన మిధున్ రెడ్డి

చిత్రపటాన్ని కింద పడవేయడం సరైన పద్ధతి కాదని ఆయన వ్యాఖ్యానించారు. పీలేరు పంచాయతీని ఆదర్శ వంతంగా తీర్చిదిద్దే తనకు టిడిపి నాయకులు ఆరోపణలు చేయడం తగదని వాస్తవాలు గ్రహించి రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించాలని ఆయన తెలిపారు. ఇకనుంచి తన బోర్డు సభ్యులతో కలసి ప్రతి వార్డులో పర్యటించి సమస్యలను పరిష్కరించేందుకు పీలేరు పంచాయతీని ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్సీపి మండల కన్వీనర్ దండు జగన్మోహన్ రెడ్డి,ఉదయ్ నారే వెంకటరమణారెడ్డి,వార్డు సభ్యులు విక్టరీ వెంకటరమణారెడ్డి, శ్రీనాథ,జైపాల్ రెడ్డి, సచిన్ తదితరులు పాల్గొన్నారు.

హాబీబ్ బాష సర్పంచ్ పదవికి అనర్హుడు.. టీడీపీ శ్రేణులు

పీలేరు మేజర్ పంచాయతీలో దాదాపు రూ.3కోట్ల అవినీతి జరిగిందని ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ఫిర్యాదుతో సంబంధిత అధికారులు నిగ్గ తేల్చారని, విధుల దుర్వినియోగంపై వివరణ ఇవ్వాలని షోకాజ్ నోటీసులు కూడా జారీ చేశారన్నారు.ఆ నోటీసులకు జవాబు చెప్పకుండా మళ్లీ సర్పంచి పదవి చేపట్టడం అనైతికమన్నారు. నిధుల దుర్వినియోగంపై స్పష్టత ఇచ్చాకే ఆయన బాధ్యతలు చేపట్టాలని డిమాండ్ చేశారు.అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న వైసీపీ సర్పంచ్ హాబీబ్ బాషా పదవికి అనర్హుడని టీడీపీ శ్రేణులు మండిపడ్డారు.పీలేరు పట్టణంలో పలు చోట్ల త్రాగునీటి కొరతతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, స్థానిక ప్రజలు మొర పెట్టుకొన్న పట్టించుకోవడం లేదని అన్నారు.గత పంచాయతీ ఎన్నికలు ప్రజాస్వామ్య పద్ధతిలో కాకుండా ప్రత్యర్థులను బెదిరించి సంబంధిత ప్రతులు చించి సర్పంచ్ పదవి పొందిన హాబీబ్ బాష పంచాయతీ కార్మికులకు వేతనాలు చెల్లించకుండా వేధించడం తగదని హితవు పలికారు.అంతేకాకుండా తాగు నీటి సరఫరా విషయంలో కార్మికులు విధుల్లో ఆటంకం కల్పిస్తూ తెలుగుదేశం పార్టీ ప్రభుత్వానికి చెడ్డ పేరు తేవడానికి కుట్ర పన్నుతున్నట్లు తమకు అనుమానం ఉందన్నారు.

విద్యార్థి దశ నుండే ఫోక్స్ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

విశాలాంధ్ర- రామాపురం : విద్యార్థి దశ నుండే భారత దేశ చట్టాలపై ఫోక్స్ చట్టాల అవగాహన కలిగి ఉండాలని రామాపురం సబ్ ఇన్స్పెక్టర్ వెంకట సుధాకర్ రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని ఆదర్శ పాఠశాలలో మంగళవారం విద్యార్థులకు భారత దేశ చట్టాలు ఫోక్స్ చట్టాలు ఎంత కఠినంగా ఉన్నాయో అవగాహన కలిగి ఉండాలని అన్నారు. చిన్నతనం నుండే మహిళల పట్ల మర్యాదపూర్వకంగా నడుచుకోవడం అలవర్చుకోవాలన్నారు.బయట మహిళలను తమ సోదరీమణులుగా భావించి మన అక్కాచెల్లెళ్లతో ఎలా ఉంటామో పక్కవారితో అలాగే మెలగాలని ఉద్బోధించారు. చిన్న వయసులోనే అల్లరి చిల్లరగా తిరిగి పోలీస్ కేసుల్లో పడితే తమ బంగారు భవిష్యత్తు నాశనం అయిపోతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ శ్యామలాదేవి ఎన్ఎస్ఎస్ ఇంచార్జ్ చిన్న రెడ్డప్ప. ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర వార్తకు స్పందన

టిడిపి నేతలను ఆశ్రయించిన ప్రిన్సిపాల్

విశాలాంధ్ర -అట్లూరు: మండలం సోమవారం నాడు విశాలాంధ్ర రాసిన వార్తకు విద్యార్థులకు అందని మెనూ అందిన కాడికి దోచుకుంటున్న ప్రిన్సిపాల్ పై వచ్చిన కథనానికి స్పందించిన ఉన్నతాధికారులు, బిత్ర పోయిన ప్రిన్సిపాల్ టిడిపి నేతలను ఆశ్రయించి తన తప్పిదాలను, అక్రమాలను, అవినీతిని బహిర్గతం కాకుండా ఉండేందుకు బద్వేల్ నియోజకవర్గం లోని తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి కార్యానికి వెళ్లి కాళ్ళ వేళ్ళ పడి నా తప్పుల క్షమించండి నేను నా తప్పును సవరించుకొని నా తప్పులను కాపాడి మీరు చెప్పినట్టు వింటాను నేను ఇక్కడ నుండి పోతే నాకు అవమానము మీరే కాపాడాలంటూ కాళ్ళ బేరానికి దిగినట్లు విశ్వసనీయ సమాచారం. మంగళవారం ఉదయం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో పిల్లలకు పాఠాలు చెప్పకుండా ప్రిన్సిపల్ తో పాటు ఐదు మంది సహచర ఉపాధ్యాయులను టీడీపీ కార్యాలయం కు తీసుకుపోవడం విద్యార్థినిల తల్లిదండ్రులు వకింత ఆశ్చర్యానికి లోనయ్యారు. విద్యార్థినిలకు అందని మెనూ పై వచ్చిన వార్తకు డిఇఓ అనురాధ స్పందించి సోమవారం నాడు ప్రచురితమైన విశాలాంధ్ర వార్త కు స్పందించిన డీఈవో అనురాధ వచ్చి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం ను ఆకస్మికంగా తనిఖీ చేశారు.

ద్విచక్రవాహనాలు పార్కింగ్‌లో వాహన దారులు జాగ్రత్త పడాలి

వాహనదారులకు అవగాహన కల్పించి ఎస్ ఐ బాలక్రిష్ణ

విశాలాంధ్ర- పీలేరు : ద్విచక్ర వాహనాలు పార్కింగ్ చేసుకోవడం చోరీకి గురి కాకుండా చూసుకోవడంలో వాహన దారులకు నిర్లక్ష్యం తగదని పీలేరు సబ్ ఇన్స్పెక్టర్ బాల కృష అన్నారు.మంగళవారం వారపు సంతలో ఆయన తన సిబ్బందితో ద్విచక్ర వాహన దారులకు అవగాహన కల్పించారు.వారపు సంతకు వచ్చిన వాహనదారులు ఎక్కడ ప్లేస్ కనబడితే అక్కడ పెట్టేయడం వెళ్లిపోవడం హాండిల్ లాక్ చేసుకొకపోవడం మళ్ళీ పోలీసులకు ఫిర్యాదు చేయడం ఇలాంటి నిర్లక్ష్యం వాహదారులకు తగదని అన్నారు.ఒకే ఒక్క కీతో పది ద్విచక్ర వాహనాలు తమ సిబ్బంది చేత స్టార్ట్ చేయించారు.చిన్నచిన్న జాగ్రత్తలు తీసుకోకపోవడం వల్ల సులభంగా విలువైన వాహనాలు కోల్పోయే అవకాశాలు ఉన్నాయని ఆయన అన్నారు సింపుల్ గా దొంగలకు అవకాశం కల్పించడానికి ఉంటుందని తెలిపారు.కాబట్టి మీ వాహనాలు పార్కింగ్ చేసేటప్పుడు హ్యాండిల్ లాక్ చేసి భద్రపరచుకోవాలని, లేదా ఫ్రంట్ వీల్ ఫోర్ లాక్ చేస్తే ఓపెన్ చేయడం ఎవరి తరం కాదని తెలిపారు. వాహనదారులు తమ వాహనాన్ని జాగ్రత్త తీసుకోవడంలో నిర్లక్ష్యం తగదని ఆయన అందరికీ ఆర్టీసీ బస్టాండ్ దగ్గర వారపు సంతలో అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో హెచ్‌సీ ఆదినారాయణ, ఆనంద్ పాల్గొన్నారు.

అతిధి అధ్యాపకుల నియామకానికి దరఖాస్తులు ఆహ్వానం

విశాలాంధ్ర-పీలేరు: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అతిథి అధ్యాపకుల నియామకానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ వై వెంకటరెడ్డి తెలిపారు. జనరల్ విభాగంలో మ్యాథ్స్ ఒకేషనల్ విభాగంలో యంఎల్ టీ, సియస్ సి గ్రూప్ లలోని సబ్జెక్టులకు ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని ఆయన తెలిపారు. ఎంఎస్సీలో మాథ్స్,బయో కెమిస్ట్రీ,మైక్రో బయాలజీ బిటెక్ లో 50% మార్కులు సాధించిన వారు ఈ పోస్టులకు అర్హులని తెలిపారు.అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవడానికి ఈ నెల 24న కలదని, 26న ఉదయం 10 గంటలకు కళాశాలకు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు హాజరుకావాలని ఆయన తెలిపారు.

23న వైవియూ ముట్టడి

విశాలాంధ్ర-కడప రూరల్ : అవినీతి అక్రమాలకు అనైతిక అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన వైవియూ ఇంచార్జ్ ఉపకులపతి (కామాచార్య) ఆచార్యా కే కృష్ణారెడ్డిని తొలగించాలని ఈ నెల 23న వైవియూ ముట్టడి చేస్తున్నట్లు ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి వి. గంగా సురేష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి జి. వల రాజు తెలిపారు. మంగళవారం వై వి యు లో కృష్ణారెడ్డి అరాచకాలపై కరపత్రం విడుదల చేసి విశ్వవిద్యాలయం లో పంచారు. ఈ సందర్భంగా వారు విశ్వవిద్యాల యాలలో ఇలాంటి అనైతిక అరాచకాలకు పాల్పడిన వారికి ఉన్నత పదవులు కట్టబెట్టడం వలన విద్యార్థినిలు విశ్వవిద్యాలయాలలో ఉన్నత చదువులకు దూరమయ్యే ప్రమాదం ఉందన్నారు. అనైతిక అరాచక వాదులు విశ్వవిద్యాలయాలలో ఉన్నత పదవుల్లో ఉండడం వలన కలకత్తా మెడికల్ కళాశాలలో జరిగిన అత్యాచార సంఘటనలు జరుగుతున్నాయన్నారు. వైవి.యు విసిని తొలగించే వరకు పోరాటం ఆగదని ఈనెల 23న వైవియు పరిపాలన భవనాన్ని ముట్టడి చేస్తున్నామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు కె శివశంకర్ , నగర ఉపాధ్యక్షులు తేజ , అకిరా నందన్ , రాజేష్ , మస్తాన్ షరీఫ్, సాయి , పరిశోధక విద్యార్థులు పాల్గొన్నారు.

దోమల నివారణకు ప్రజల సహకారం

విశాలాంధ్ర-యర్రగుంట్ల : దోమల ద్వారా సంక్రమించే వ్యాధుల నివారణకు ప్రజల సహకారం తప్పనిసరి అని డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ శాంతికళ అన్నారు. మంగళవారం ప్రపంచ దోమల నివారణా దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక అర్బన్ హెల్త్ సెంటర్ ప్రాంగణం లో వైద్య సిబ్బందికి అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దోమల సంతానోత్పత్తికి కారణమయ్యే ప్రదేశాలను గుర్తించి ప్రజల భాగస్వామ్యంతో పరిసరాల పరిశుభ్రతకు కృషిచేయాలని సూచించారు. ప్రతి శుక్రవారం తప్పనిసరిగా ఫ్రైడే-డ్రైడే పాటించాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో అర్బన్ వైద్యులు డా.శ్రీనాథ్‌రెడ్డి, హెల్త్ ఎడ్యుకేటర్ వెంకటేశ్వర్లు, లక్షుమయ్య, ప్రసాద్‌తో పాటు సూపర్‌వైజర్ ఓబులేసు, ఏఎన్ఎంలు, ఆశకార్యకర్తలు పాల్గొన్నారు.

రవిరెడ్డి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-చెన్నూరు : కమలాపురం నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే పోచంరెడ్డి రవీంద్రనాథ్‌రెడ్డి జన్మదిన వేడుకలను వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహిం చారు. ఉదయం పునీత్ లారెన్స్ వృద్ధాశ్రమంలో వృద్దులకు అల్పాహారం అందివ్వడం జరిగింది. అలాగే చెన్నూరులోని సీనియర్ మైనార్టీ నాయకులు అబ్దుల్ రబ్ షాప్ దగ్గర కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ జీఎన్ భాస్కర్‌రెడ్డి, ఎంపీపీ చీర్ల సురేష్‌యాదవ్‌లు మాట్లాడుతూ ప్రజా సేవకే అంకితమైన మా నాయకుడు రవీంద్రనాథ్‌రెడ్డికి భగవంతుని ఆశీస్సులు ఎల్లవేళలా మెండుగా ఉండాలని మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ టౌన్ కన్వీనర్ ముదిరెడ్డి సుబ్బారెడ్డి, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు సొంటం నారాయణరెడ్డి, ఎర్రసాని మోహన్‌రెడ్డి, శ్రీనివాసు లు, జగన్నాథం, పుల్లారెడ్డి, రమణ, సీనియర్ మైనార్టీ నాయకులు అన్వర్ హుసేన్, అబ్దుల్ రబ్, కోఆప్షన్ మెంబర్ వారీష్, అష్రత్, ఎంపీటీసీ చంద్ర తదితరులు పాల్గొన్నారు.

జమ్మలమడుగు వైసీపీ ఇన్‌చార్జ్ మార్పు తప్పదా ?

రేసులో ముందున్న ఎమ్మెల్సీ పొన్నపురెడ్డి రామసుబ్బారెడ్డి- మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సుధీర్ రెడ్డి పయనం ఎటువైపు

అయోమయంలో జమ్మలమడుగు వైసీపీ క్యాడర్

విశాలాంధ్ర - జమ్మలమడుగు : 2024 సార్వత్రిక ఎన్నికల ఫలితాల అనంతరం జమ్మలమడుగు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో నిస్తేజం స్పష్టంగా కనిపిస్తుంది. 2019 ఎన్నికల్లో జమ్మలమడుగు ఎమ్మెల్యేగా డాక్టర్ సుధీర్ రెడ్డి గెలుపొందడంతో ఇప్పటివరకు ఆయన నాయకత్వంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ముందుకు వెళ్ళింది. ఈ ఎన్నికల్లో డాక్టర్ సుధీర్ రెడ్డి ఓటమి పాలు కావడంతో ఆయన రాజకీయాలకు స్వస్తి చెప్పాలనుకుంటున్నారని వార్తలు విస్తృతంగా ప్రచారంలో ఉండడంతో జమ్మలమడుగు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ క్యాడర్లో గందరగోళం నెలకొంది. 2024 సార్వత్రిక ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ సుధీర్ రెడ్డి, ఎన్డీఏ కూటమి అభ్యర్థి చదిపిరాళ్ల ఆదినారాయణ రెడ్డి మధ్య పోటీ తారస్థాయికి చేరి ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. ఆ ఎన్నికల సందర్భంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ, ఎన్డీఏ కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు మధ్య విద్వేషాలు తారాస్థాయికి చేరాయి. ఎన్నికల ఫలితాల్లో చదిపి రాళ్ల ఆదినారాయణ రెడ్డి విజయం సాధించడంతో ఒక్కసారిగా మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సుధీర్ రెడ్డి,వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు వైరాగ్యంలోకి వెళ్లారు. మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి పార్టీ శ్రేణులకు అందుబాటులో లేకుండా పోయారని, ఆయన రాజకీయాలకు స్వస్తి పలికే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని కార్యకర్తలు చర్చించుకుంటున్నారు. ఇప్పటికే మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి హైదరా బాదులో తన కుటుంబంతో సహా స్థిరపడినట్లు మరికొందరి వాదన. ఈ వ్యవహా రాలన్నిటిని పరిశీలిస్తున్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం జమ్మలమడుగు ఇంచార్జ్ మార్పుపై దృష్టి సారించిందని కార్యకర్తలు చర్చించు కుంటున్నారు. అందులో భాగంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ముఖ్యులతో మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి హైదరాబాదులో ప్రత్యేక సమావేశం నిర్వహించినట్లు గుసగుసలు వినబడుతున్నాయి. ఈ సమావేశంలో జమ్మలమడుగు వైసిపి ఇంచార్జ్ మార్పు పై స్పష్టమైన సంకేతాలు మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డికి ఇచ్చినట్లు సమాచారం. ఎమ్మెల్సీ పొన్నపురెడ్డి రామ సుబ్బారెడ్డి కి త్వరలో జమ్మలమడుగు ఇన్చార్జ్ బాధ్యతలు ఇచ్చేందుకు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సిద్ధంగా ఉన్నారని ఇప్పటికే ఆ దిశగా అడుగులు పడుతున్నాయని, జమ్మలమడుగు నియోజకవర్గంలోని వైసీపీ నాయకులకు ఈ వ్యవహారం పై సమాచారం కూడా అందినట్లు పార్టీ శ్రేణులు బాహాటంగా చర్చించుకుంటున్నారు.

ఎమ్మెల్సీ పొన్నపురెడ్డి రామ సుబ్బారెడ్డి నాయకత్వంలో జమ్మలమడుగు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పునర్ వైభవానికి వైసీపీ అధిష్టానం కసరత్తు చేస్తున్నట్లు కనిపిస్తుంది. పొన్నపురెడ్డి రామసుబ్బారెడ్డికి ఎమ్మెల్సీ పదవి ఇంకా ఐదు సంవత్సరాలు ఉండడంతో పార్టీ కార్యకర్తలకు, నాయకులకు అండగా ఉంటారని అధిష్టానం ఆ దిశగా అడుగులు వేస్తుంది.రానున్న ఐదు సంవత్సరాలు కూటమి ప్రభుత్వం పార్టీ శ్రేణులకు ఇబ్బందులు కలిగిస్తే వాటిని రామసుబ్బారెడ్డి అయితే దీటుగా ఎదుర్కొని పార్టీ శ్రేణులకు అండగా ఉంటారని అధిష్టానం ఆలోచనగా ఉందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఇటీవలే నంద్యాల జిల్లాకు వైయస్ జగన్మోహన్ రెడ్డి పర్యటనలో భాగంగా పొన్నపురెడ్డి రామసుబ్బారెడ్డి తో జమ్మలమడుగు వైసిపి ఇన్చార్జి మార్పు పై చర్చలు జరిగినట్లు తెలుస్తోంది.త్వరలో ఎమ్మెల్సీ పొన్నపురెడ్డి రామసుబ్బారెడ్డి జమ్మలమడుగు నియోజకవర్గ కార్యకర్తల సమావేశం నిర్వహిస్తారని ఒక సమాచారం. ఈ సమావేశం అనంతరం వైసిపి అధిష్టానం జమ్మలమడుగు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జిగా పొన్నపురెడ్డి రామసుబ్బారెడ్డిని ప్రకటించే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. ఇప్పటి వరకు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సుధీర్ రెడ్డి నాయకత్వంలో పని చేసిన వైసీపీ శ్రేణులు పరిస్థితి అయోమయంగా ఉంది. ఇప్పటి వరకు పని చేసిన తమను రామసుబ్బారెడ్డి చేర తీస్తారో లేక తన సొంత వర్గానికి ప్రాధాన్యత కల్పిస్తారో అనే సందిగ్ధ పరిస్థితులలో కార్యకర్తలు ఉన్నారు.

పరస్పర సహకారంతో ప్రజా సమస్యల పరిష్కారం: డీఎస్పీ

విశాలాంధ్ర-పులివెందుల: పరస్పర సహకారంతో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని డీఎస్పీ మురళీనాయక్ వెల్లడించారు. ఎస్పీ.హర్ష వర్ధన్ రాజు ఆదేశాల మేరకు ప్రభుత్వ సంస్థల ఆవరణములో, పబ్లిక్ ప్రదేశములలో అలాగే రహదారులకు ఇరువైపుల ఉన్న పిచ్చి మొక్కలను, చెత్త చెదారములను తొలగించి త్రాగి పడవేసిన ఖాళీ మధ్యము సీసాలను, ఉపాధ్యాయులు, విధ్యా కమిటి మరియు విధ్యార్థుల సహకారముతో మంగళవారం శుభ్రపరచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొంత మంది ఆకతాయులు స్కూల్స్, గుడులు, ప్రభుత్వ ఆఫీస్ ఆవరణములు, రోడ్డులకు ఇరువైపువున్న పుట్ పాతులు, పొలాల్లో ఇతర బహిరంగ ప్రదేశములలో మద్యము సేవిస్తూ అక్కడ ఖాళీ మధ్యము సీసాలు, గ్లాసులు మొదలగునవి పడవేసి పరిసరాలను అశభ్రపరచి ప్రజలకు, రైతులకు, విద్యార్థులకు అసౌ కర్యము కలగచేస్తున్నారన్నారు. బహిరంగ ప్రదేశములలో మ ధ్యము సేవించుట నిషేదము అట్టి వారిపై పోలీసులు చట్టపరముగా కఠినమైన చర్యలు ఉంటా యని హెచ్చరించారు. అదేవిధముగా పోలీ సులు ఇతర డిపార్ట్‌మెంట్ సిబ్బందితో, సమన్వ యముగా కలసి పనిచేయ డం, వారితో వ్యవహరించవలసిన తీరు గురించి పోలీసు సిబ్బందికి సూచనలు చేశారు. ఇకముందు పోలీసులు ఇతర డిపార్ట్‌మెంట్‌ల వారు ఒకరినొకరు సహకరిం చుకొని ప్రజల సమస్యలను పరిస్కరించుటలో ముందు ఉండాలని పిలుపు నిచ్చారు.

రాజీవ్ గాంధీ గొప్ప దార్శనికుడు: తులసిరెడ్డి

విశాలాంధ్ర-వేంపల్లి: భారత రత్న,భారత మాజీ ప్రధాని,ఏఐసీసీ మాజీ అధ్యక్షులు స్వర్గీయ రాజీవ్ గాంధీ గొప్ప దార్శనికుడు, రాజనీతిజ్ఞుడు అని రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ నేత డాక్టర్ ఎన్ తులసి రెడ్డి అన్నారు. మంగళవారం వేంపల్లి లో స్వర్గీయ రాజీవ్ గాంధీ 80 వ జయంతిని కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ 5 ఏళ్లు ప్రధాన మంత్రిగా,6 ఏళ్లు ఏఐసీసీ అధ్యక్షులుగా అటు దేశానికి,ఇటు పార్టీకి ఎనలేని సేవ చేశారన్నారు. ఓటు కనిష్ట వయో పరిమితిని 21 ఏళ్ల నుంచి 18 ఏళ్లకు తగ్గించి ఎక్కువమంది యువతను ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వామ్యులను చేసిన యువత పక్షపాతి అన్నారు. స్థానిక ప్రభుత్వాలలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించే మహిళా సాధికారతకు కృషి చేసిన మహిళా పక్షపాతి రాజీవ్. అన్నారు. 73,74 రాజ్యాంగ సవరణల ద్వారా స్థానిక సంస్థలకు రాజ్యాంగ ప్రతిపత్తి కల్పించి గ్రామ స్వరాజ్యానికి బాటలు వేసిన అసలైన గాంధేయ వాది రాజీవ్ అన్నారు. దేశం లో ఎలెక్ట్రానిక్,సమాచార విప్లవానికి శ్రీకారం చుట్టారు.నేడు ప్రతి ఇంట్లో టీవీ,ప్రతి ఒక్కరి చేతిలో సెల్ ఫోన్ ఉన్నాయంటే కారకుడు రాజీవ్. అన్నారు. ఆయన జీవన విధానం ప్రతి ఒక్కరికీ ఆదర్శం, అనుసరణీయం, స్ఫూర్తిదా యకం అని తులసి రెడ్డి కొనియాడారు. కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు సుబ్రమణ్యం, రామకృష్ణ, అమర్ నాథ్ రెడ్డి, ఉత్తన్న,,బాబు, సుబ్బరాయుడు, వేమా రాజా, వేమయ్య, వినయ్,వెంకటేశు,మాష్,రవి, మదార్ పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యతనివ్వాలి

విశాలాంధ్ర-లింగాల: ప్రతి ఒక్కరూ వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యతనివ్వాలని పోలీసులు వెల్లడించారు. లింగాల జడ్పి ఉన్నత పాఠశాలలో మంగళవారం పోలీసులు శ్రమదానం చేశారు. ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు ఎస్ ఐ మధుసూదన్ రావు ఆధ్వర్యంలో నిర్వాహంచిన ఈ శ్రమదానం కార్యక్రమంలో భాగంగా కంపెచెట్లను ముళ్ల పొదలను తొలగించి శుభ్రం చేశారు. అలాగే బిసి హాస్టల్ ఆవరణలో కూడా చెత్తచెదారాన్ని తొలగించి శుభ్రం చేశారు. పోలీసులు మాట్లాడుతూ పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంటే ఎలాంటి వ్యాధులు దరిచేరమన్నారు. వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత కూడా అంత ముఖ్యమన్నారు. పరిశుభ్రత ఎక్కడ ఉంటే అక్కడ ఆరోగ్యం ఉంటుందని పోలీసులు వెల్లడించారు. వర్షాకాలం రానుండటంతో వర్షపునీరు నిల్వ లేకుండా చూడాలన్నారు. వర్షపునీరు ఉన్న చోట దోమలు సంతానోత్పత్తి జరుగుతుందన్నారు. దోమల వల్ల వివిధ రకాల వ్యాధులు ప్రబలుతాయని తెలిపారు. కావున ప్రతి ఒక్కరూ పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యతనివ్వాలని వారు కోరారు.